ప్రజాశక్తి

మంగళవారం 16 డిసెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ఒఆర్ఆర్‌కు 5800 ఎకరాల భూసేకరణ

గెజిట్ విడుదల చేసిన జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని చుట్టుపక్కల ప్రాంతాలను కలుపుతూ నిర్మించనున్న ఔటర్ రింగ్‌రోడ్డుకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ ఎంపిక చేసిన గ్రామాల్లో సేకరణ ద్వారానే భూమిని తీసుకునేందుకు వీలుగా ఈ నోటిఫికేషన్ జారీ అయినట్టు అధికార వర్గాలు తెలిపాయి.

గుంటూరు జిల్లాలోని మొత్తం 39 గ్రామాల పరిధిలో 4600 సర్వే నంబర్లతో 5800 ఎకరాల భూమిని సేకరణ ద్వారా తీసుకోనేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థకు భూములు అప్పగించేందుకు వేర్వేరుగా సేకరణ ప్రక్రియ చేపట్టనున్నారు. మొత్తం భూమిని రెవెన్యూ అధికారులు జాతీయ రహదారి అభివృద్ధి సంస్థకు అప్పగించాల్సి ఉంది. భూసేకరణకు సంబంధించి రెవెన్యూ అధికారుల బృందాలను ఏర్పాటు చేశారు. భూమి సేకరణ విషయంలో రైతులకు పరిహారం, ఇతర సదుపాయాలు కల్పించడానికి భూసేకరణ చట్టం 2013 ప్రకారం చెల్లింపులు చేయనున్నారు. గుంటూరు తూర్పు, పశ్చిమ మండలాలు, తెనాలి, దుగ్గిరాల, మంగళగిరి, తాడేపల్లి, మేడికొండూరు మండలాల పరిధిలో సేకరణకు గెజిట్‌లో సర్వే నంబర్లతో పొందుపర్చారు. మొత్తం 39 గ్రామాలలో ఎంపిక చేసిన భూములను తీసుకోనున్నారు. పల్నాడు జిల్లా అమరావతి, పెదకూరపాడు మండలాల్లోని లింగాపురం, ధరణికోట, ముస్సాపురం, పాటిబండ్ల, జలాల్‌పురం, కంభంపాడు, తాళ్లూరు, లింగంగుంట్ల, బలుసుపాడు తదితర గ్రామాల్లో భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది.

అవుటర్ రింగ్ రోడ్డు మొత్తం ప్రాజెక్టులో గుంటూరు, పల్నాడు, ఎన్‌టిఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల పరిధిలో 121 గ్రామాలు, 23 మండలాలు భూములు తీసుకునేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. ఐదు జిల్లాలో సంబంధిత భూ సేకరణ అధికారులు నోటిఫికేషన్ల విడుదలకు చేస్తున్నారు. అభ్యంతరాలు స్వీకరణకు 21 రోజుల గడువును కేటాయించనున్నారు. అమరావతి అవుటర్ రింగ్‌రోడ్డు 6 వరుసలతో ▶ 2లో

మంగళగిరికి నేడు సిఎం చంద్రబాబు రాక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేసేందుకు మంగళగిరిలోని ఎపిఎస్‌పి 6వ బెటాలియన్ ప్రాంగణానికి సిఎం చంద్రబాబు మంగళవారం రానున్న నేపథ్యంలో పోలీసు అధికారులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎస్‌పి వకుల్ జిందాల్ పోలీసు బందోబస్తుపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి సెక్టార్ ఇన్‌ఛార్జి తమకు సమీపంలోని సెక్టార్ ఇన్‌ఛార్జులతో నిరంతర సమన్వయంతో ఉండాలన్నారు. ప్రతి సెక్టార్‌లో పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్‌ను వినియోగిస్తూ, తగిన మార్గదర్శక సూచికలు ఏర్పాటు చేయాలని, రోడ్లపై ఎక్కడా అనధికారిక పార్కింగ్ జరగకుండా చూడాలని చెప్పారు. అనంతరం సభా ప్రాంగణంలోని పోలీస్ కంట్రోల్ కేంద్రాన్ని ఎస్‌పి సందర్శించారు. అదనపు ఎస్‌పిలు రమణమూర్తి, రవికుమార్, హనుమంతు పాల్గొన్నారు.

కొల్లిపర మహిళకు స్క్రబ్ టైఫస్

ప్రజాశక్తి - కొల్లిపర : మండల కేంద్రమైన కొల్లిపర శివారు బీసీ కాలనీకి చెందిన మహిళ జ్వర లక్షణాలతో తెనాలిలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చేరగా సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించిన స్క్రబ్ టైఫస్‌గా నిర్ధారించారు. అపరిశుభ్రతే వ్యాధికి కారణమని వైద్యులు చెబుతున్నారు. రోగి పరిస్థితి నిలకడగానే ఉందన్నారు.

అంధుల టి20 క్రికెట్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి - పెదకాకాని

నంబూరు సమీపంలోని గోకరాజు గంగరాజు - ఎంఎస్‌కె ప్రసాద్ క్రికెట్ స్టేడియంలో జాతీయ అంధుల టీ20 క్రికెట్ టోర్నీని (గ్రూప్-ఎ మ్యాచ్‌లు) సోమవారం ప్రారంభమైంది. ఇండస్ ఇండ్ బ్యాంక్ నాగేశ్ ట్రోఫీ పేరిట మాజీ ఇంటర్నేషనల్ టీం కెప్టెన్ అజయ్ కుమార్‌రెడ్డి నిర్వహిస్తున్న ఈ టోర్నీ ఎనిమిదో ఎడిషన్‌గా ఐదు జట్లతో జరుగుతోంది. టోర్నీని ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తి కృష్ణమోహన్ ప్రారంభించి మాట్లాడుతూ అంధ క్రీడాకారులు ప్రతిభతో పాటు ఆత్మవిశ్వాసాన్ని చాటుతూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. అంధుల క్రీడాభివృద్ధికి శాప్ చైర్మన్ రవినాయుడు సహకారం బాగుందని అభినందించారు. రవి నాయుడు మాట్లాడుతూ అంధుల క్రికెట్‌తోపాటు పారా అథ్లెటిక్స్, ఇతర అనేక క్రీడల్లో ప్రతిభావంతులను ▶ 2లో

టోర్నీని ప్రారంభించి మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి కృష్ణమోహన్

గుంటూరులో ర్యాలీగా వెళ్తున్న వైసిపి నాయకులు

వైసిపి కేంద్ర కార్యాలయానికి సంతకాల పత్రాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి, పల్నాడు జిల్లా

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గుంటూరు, నరసరావుపేటలో వైసిపి ఆధ్వర్యంలో సోమవారం భారీ ప్రదర్శనలు చేపట్టారు. ఆ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణలో ప్రజలతో గుంటూరు జిల్లాలో సేకరించిన 4,78,059 సంతకాలు, పల్నాడు ▶ 2లో

గుంటూరులో జెండావిష్కరణ

జాతీయ మహాసభను జయప్రదం చేయండి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో విస్తృతంగా సిఐటియు జెండాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

విశాఖ పట్టణంలో ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకూ నిర్వహిస్తున్న సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో, గుంటూరు నగరంలో పలుచోట్ల యూనియన్ జెండాలను ఆవిష్కరించారు. నరసరావుపేటలోని మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జెండాను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్ ఆవిష్కరించి మాట్లాడుతూ దుర్మార్గపూరితమైన లేబర్ కోడ్‌లను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకురాగా వాటిని సమర్థిస్తూ ఇక్కడ అసెంబ్లీలో సిఎం, మంత్రులు బిల్లు ప్రతిపాదించడం దారుణమన్నారు. కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకూ అన్ని రంగాల కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి, కార్పొరేట్లకు లాభాలు దోచిపెట్టడానికి ప్రభుత్వాలు పూనుకున్నాయని విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులను పర్మిట్ హామీని విస్మరించారని, జీతాలూ సకాలంలో ఇవ్వడం లేదని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాట కార్యాలచరణ కోసం జరిగే ▶ 2లో

నరసరావుపేటలో జెండావిష్కరణ

టాయిలెట్‌కు వెళ్లినందుకు విద్యార్థినికి శిక్ష

మోకాలిపై నిల్చోబెట్టిన యాజమాన్యం - ఫిర్యాదు చేసినా దక్కని పరిష్కారం

ప్రజాశక్తి-గుంటూరు

పాఠశాలలో 3వ తరగతి బాలిక టాయిలెట్‌కు వెళ్లినందుకు యాజమాన్యం గంటన్నరపాటు మోకాలిపై నిల్చోబెట్టటంపై తల్లిదండ్రులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. గతంలో డిసెంబర్ 1న ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసి 15 రోజులు దాటినా ఎలాంటి చర్యలూ తీసుకోకపోవటంతో సోమవారం తిరిగి ఫిర్యాదు చేసేందుకు తల్లిదండ్రులు సంకు త్రిలోచన, నరసింహారావు గ్రీవెన్స్‌కు వచ్చారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు, పట్టాభిపురంలోని జికెఆర్ స్కూల్లో వారి ముగ్గురు పిల్లలు చదువుతున్నారు. వారి పాప టాయిలెట్‌కు వెళ్లగా అప్పటికే బాత్‌రూమ్‌లో వేరే వారు ఉండటంతో సదరు పాప డోర్ కొట్టింది. అయితే యజమాన్యం సదరు పాపను డోర్ కొట్టినందుకు శిక్షిస్తూ మోకాలిపై నిల్చోబెట్టారని, చేయి కూడా చేసుకున్నారని వాపోయారు. దీనిపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకూ విచారణ చేయకుండానే తమ ఫిర్యాదు పరిష్కారమైనట్లు అధికారులు చూపిస్తున్నారని, దీంతో తిరిగి ఫిర్యాదు చేయటానికి వచ్చామని అన్నారు. ఈ ఘటన నేపథ్యంలో తమ పిల్లలు ముగ్గురినీ పాఠశాలకు రానివ్వట్లేదని, వేరే పాఠశాలకు వెళ్లేందుకు కూడా అనుమతి ఇవ్వట్లేదని తల్లిదండ్రులు తెలిపారు. దాదాపు 20 రోజులకుపైగా తమ పిల్లలకు పాఠశాలకు వెళ్లట్లేదని, తమకు న్యాయం చేయాలని కోరారు.

ఎన్‌సిసి క్యాడెట్‌లకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి -పెదనందిపాడు

పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలకు చెందిన 10మంది ఎన్‌సిసి క్యాడెట్స్‌కు సోమవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో అథ్లెటిక్స్ కమిటీ జిల్లా సెక్రటరీ గణేశుని రాంబాబు ప్రశంసా పత్రాలను అందజేశారు. వీరు మండలంలోని పాలపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ఈ నెల 13, 14 తేదీలలో నిర్వహించిన 45వ ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అదెలటిక్స్ ఛాంపి యన్షిప్ పోటీల నిర్వహణకు వాలంటీర్స్‌గా వ్యవహ రించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వీర రాఘవయ్య, మాట్లాడుతూ సమాజ సేవలో తమ కళాశాల విద్యార్థులు ముందుం టారన్నారు. కార్యక్రమంలో ఎన్.సి.సి ఇంచార్జి డాక్టర్ పాతూరి శ్రీనివాస్, అథ్లెటిక్స్ కమిటీ ఆర్గనైజర్లు బండారు రాంబాబు, నూతి పూర్ణయ్య పాల్గొన్నారు.

బొల్లేశ్వరరావు గృహ ప్రవేశానికి ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని చందవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తూబాటి బొల్లేశ్వరరావు (ఆర్‌ఎంపి) గృహప్రవేశానికి చిలకలూరిపేట, నరసరావుపేట ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, చదలవాడ అరవిందబాబు సోమవారం హాజరయ్యారు. బొల్లేశ్వరరావు దంపతులను సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఆర్‌ఎంపి వైద్యునిగా ఎంతోమందికి బొల్లేశ్వరరావు వైద్యసేవలు అందించారని అభినందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బి.సత్యనారాయణ, వై. వెంకట్రామిరెడ్డి, వై.పుల్లారెడ్డి పాల్గొన్నారు.

నరసరావుపేటలో ర్యాలీ

వైసిపి కేంద్ర కార్యాలయానికి సంతకాల పత్రాలు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో సేకరించిన 4.37 లక్షల సంతకాల పత్రాలను అన్ని నియోజకవర్గాల నుండి తీసుకుని జిల్లా కార్యాలయాలకు తెచ్చారు. ఈ సందర్భంగా గుంటూరులో స్థానిక లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసిన అనంతరం సంతకాలు చేసిన పత్రాల వాహనాన్ని పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయానికి తరలించారు. ఎమ్మెల్సీలు ముడుగుడు హనుమంతరావు, చంద్రగిరి ఏసురత్నం, పార్లమెంట్ పరిశీల కులు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, పోతిన మహేష్ నియోజకవర్గాల సమన్వయకర్తలు, ఆ పార్టీ శ్రేణులు భారీగా వచ్చారు. నరసరావుపేటలోని వైసిపి జిల్లా కార్యాలయం భారీ ర్యాలీ నిర్వహించారు. పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త పూనూరు గౌతమ్ రెడ్డి, మాజీ మంత్రి విడదల రజిని, నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

అంధుల టి20 క్రికెట్ టోర్నీ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహిస్తున్నామన్నారు. పారా అథ్లెటిక్స్‌కు ప్రత్యేక జీవోను ప్రభుత్వం తెచ్చిందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తోందని, ప్రత్యేక ఇన్సెంటివ్‌లు ప్రకటించిందని తెలిపారు. ఇందుకు ప్రభుత్వం నుండి రూ.3 కోట్లను అసోసియేషన్లకు కేటాయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా చైర్మన్, సమర్ధనం ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ జి.కె. మహంతేష్, ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ జి.కోటేశ్వరరావు, దివ్యాంగులు సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.రవిప్రకాష్‌రెడ్డి, ఏపీడీఏఎస్‌సీఏసీ చైర్మన్ జి.నారాయణ స్వామి, గ్లావెన్ కన్సల్టెన్సీ డైరెక్టర్ చెన్నా కరుణ, సీఏబీ-ఏపీ అధ్యక్షుడు చెన్నా శరత్‌బాబు పాల్గొన్నారు.

ఒఆర్‌ఆర్‌కు 5800 ఎకరాల భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

190 కిలో మీటర్ల పొడవున నిర్మించనున్నారు. తెనాలి-నదివెలుగు నుంచి చెన్నై-కోల్ కతా జాతీయ రహదారి కాజ వరకు 17.5 కిలో మీటర్లు, నారా కోడూరు నుంచి గుంటూరు శివారులోని బుడంపాడు వరకు 5.5 కిలో మీటర్లు లింకు రోడ్లు నిర్మిస్తారు. గుంటూరు జిల్లా మేడికొండూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా లింకు రోడ్లను వేస్తారు. గుంటూరు జిల్లా పరిధిలో ఒకేసారి 5800 ఎకరాల భూమిని అవుటర్ రింగ్ రోడ్డుకోసం తీసుకోనుండటంతో రైతుల్లో కలకలం బయలుదేరింది.

జాతీయ మహాసభను జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

సిఐటియు అఖిలభారత మహాసభను జయప్రదం చేయాలని కార్మిక వర్గాన్ని కోరారు. కార్యక్రమంలో ఫెడరేషన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్. సిలార్ మసూద్, నాయకులు షేక్ చిన్న అల్లాబక్షు, సోమశేఖర్, బాలాజీ సింగ్, వాసు, ఖాదర్, రమేష్, రమణ పాల్గొన్నారు.

గుంటూరులోని మున్సిపల్ మస్టర్ పాయింట్లు, భవన నిర్మాణ కార్మికుల అడ్డాలు, ఆటోస్టాండ్‌లు, ముఠా కార్మికుల పని ప్రదేశాలలో, కార్మికుల నివాస ప్రాంతాలలో సిఐటియు పతాకాలు ఎగురవేశారు. మహాసభల ముగింపు సందర్భంగా జనవరి 4న విశాఖ పట్టణంలో జరిగే కార్మిక బహిరంగ సభను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. బి.సత్యనారాయణ, పూనేపల్లి శ్రీనివాసరావు, షేక్‌బాషా, షేక్ జిలాని, మందా రాజేష్, నామతోటి రాణి, కుంభా శివయ్య కారసాల సౌరమ్మ, సుజాత, చెంచయ్య, వై.ప్రభుదాసు, కె. మరియదాసు, జస్వంత్, శ్రీనివాస నాయక్, కిరణ్ పాల్గొన్నారు. ఆర్టీఐ ఆఫీసు వద్ద జి.లూథర్‌పాల్ అధ్యక్షతన జెండాను సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ ఆవిష్కరిచి మాట్లాడారు. 50 ఏళ్లుగా కార్మిక హక్కుల పరిరక్షణకు సిఐటియు రాజీలేని పోరాటం చేస్తోందని చెప్పారు. కార్మిక చట్టాలు నిర్వీర్యం చేస్తూ తెచ్చిన లేబర్ కోడ్‌ల రద్దు కోసం పోరాటం కొనసాగిస్తుందన్నారు. మన రాష్ట్రంలో అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతోందని చెప్పారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కులు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఎ.నికల్సన్, షేక్ మస్తాన్‌వలి,షేక్ కాశీం వహీద్, ఆర్.పద్మనాభుడు, కార్మికులు పాల్గొన్నారు. పాతగుంటూరు సుద్దపల్లి డొంకలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం డి.విష్ణువర్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. శ్రామిక నగర్లో, సుద్దపల్లి డొంకలో జెండాలను టి.శ్రీనివాస్ ఆవిష్కరించారు. సైదా, టి.శ్రీనివాస్, ప్రమీల, కార్తీక్, జానీ, బాషా, రియాజ్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. హిందూ కాలేజ్ ఆటోస్టాండ్, చేబ్రోలు హనుమయ్య కంపెనీ, అరండల్‌పేట 16వ లైన్‌లోని ఆటో స్టాండులలో జెండా ఆవిష్కరణలు చేశారు. సిఐటియు నగర కన్వీనర్ బి.ముత్యాలరావు, ఆటో యూనియన్ నగర అధ్యక్షుడు షేక్.మస్తాన్‌వలి, షేక్ ఖాశింషహీద్ జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. కె.కోటేశ్వరావు, జి.శ్రీనివాస రావు, మేరీబాబు, విక్రమ్, కృష్ణ పాల్గొన్నారు. టింబర్ ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మస్తాన్ దర్గా నుండి విజయలక్ష్మి థియేటర్ వద్ద సిఐటియు జెండా వరకూ ముఠా కార్మికులు ప్రచార ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెండాను సీనియర్ నాయకులు ఎస్.కె.వలి ఆవిష్కరించారు. ముఠా వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడారు. ముఠామేస్త్రీలు బి.వెంకటేశ్వర్లు, ఉమర్‌బాష, సైదా, ముఠా కార్మికులు పాల్గొన్నారు. పరమాయ కుంటలో సిఐటియు జెండా ఆవిష్కరణలో నగర నాయకులు కె.శ్రీనివాస్ ప్రసంగించారు. బిల్డింగ్ రంగం నాయకులు సిహెచ్. సుబ్బరాయుడు యూనియన్ జెండాను ఆవిష్కరించారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులు టి.రాధ కార్మిక గేయాలను ఆలపించారు. ఎస్.మస్తాన్, బి.సుచరిత, షేక్.ఆరిఫా వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

గుంటూరులో

రెండవ దశ పూలింగ్‌ను ఉపసంహరించుకోవాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి- తాడేపల్లి

నూతన రాజధాని అమరావతి కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండో దశ పూలింగ్ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఎం భాగ్యరాజు అధ్యక్షతన జరిగిన సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజధాని అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులకై రాష్ట్రంలోని అఖిలపక్షాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై కూటమి ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాజధాని నిర్మాణానికి మొదటి దశలో భూములు ఇచ్చిన రైతులు రిటన్ బుల్ ప్లాట్లను అభివృద్ధి చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజధాని, రాష్ట్రము సమగ్రంగా అభివృద్ధి చెందకపోవడానికి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వమే ప్రధాన కారణమని విమర్శించారు. రాజధాని నిర్మాణ విషయంలో చట్టపరమైన బాధ్యతను కేంద్రం విస్మరించిందని మండిపడ్డారు. రాజధాని అమరావతికి చట్టం చేయడంలో కేంద్ర ప్రభుత్వం కుంటి సాకులు చెబుతుందని ధ్వజమెత్తారు. రాజధానిలో రైతుల కోరుతున్న విధంగా గ్రామ కంటాల సమస్య, జరీబు భూమి సమస్యల ను పరిష్కరించడానికి, అధికారులకుఎన్ని సంవత్సరాలు సమయం కావాలని ప్రశ్నించారు. నేటికీ రైతుల ప్లాట్స్ పై బ్యాంకు రుణా లు ఇచ్చే విషయంలో అధికారులు, ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తపరిచారు. రాజధాని విద్యార్థులకు ఉచిత విద్య అమలు జరగటం లేదని, హెల్త్ కార్డుల పరిస్థితి ఏంటని కొత్త కార్డులు ఎప్పుడు ఇస్తారని నిలదీశా రు. రాజధానిలో పేదల కు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. రాజధాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యచరణకు సిద్ధమవుతుందని చెప్పారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ మాట్లాడుతూ రాజధానిలో అర్హులందరికీ సామాజిక పెన్షన్ ఇవ్వాలని ,పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. రాజధానిలో కార్మిక చట్టాలు అమలు జరగటం లేదని, జరుగుతున్న అభివృ ద్ధి పనులలో స్థానికులకు ఉపాధి కల్పించడం లేదని విమర్శించారు.రాజధానిలోని ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం ఎప్పుడు చేపడతారని నేతాజీ ప్రశ్నించారు. రాజధాని లోని అన్ని గ్రామాలలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి, డివిజన్ నాయకులు జె నవీన్ ప్రకాష్, పేరం బాబురావు, బక్కి రెడ్డి, వల్లబాపురం వెంకటేశ్వరరావు, షేక్ జానీ, కే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిహెచ్ బాబురావు

సబ్‌కలెక్టర్ గ్రీవెన్స్‌కు 17 అర్జీలు

ప్రజాశక్తి - తెనాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులు అర్జీలు స్వీకరించారు. మున్సిపల్ కమి షనర్ జె.రామఅప్పలనాయుడు వెల్లడించిన వివరాల ప్రకారం ఇంజనీరింగ్ విభాగానికి సంబం ధించి 23వ వార్డులో మంచి నీటి కుళాయిపై ఉన్న నీటి పన్ను - గురించి, 38వ వార్డులో మంచి నీటి కుళాయి తొలగించాలని కోరుతూ అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో 17 అర్జీలు దాఖలయ్యాయి. వాటిలో రెవిన్యూ విభాగానికి సంబం ధించి ఆరు, పోలీసుశాఖకు 4, మున్సిపల్, ఎంపిడివో కార్యాలయానికి సంబంధించి రెండు చొప్పున, మెడికల్, ఆర్డబ్ల్యూఎస్, ఎండోమెంట్ విభాగాలకు సంబంధించి ఒక్కో అర్జీ చొప్పున దాఖలయ్యాయి. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలకు జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి- తాడేపల్లి

69వ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ అండర్ 14 విభాగంలో నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం గవర్నమెంట్ హైస్కూల్‌లో 16వ తేదీ నుండి 18 వ తేదీ వరకు జరుగు తున్నాయి. ఈ పోటీలలో జడ్పీ హైస్కూల్ తాడేపల్లికి (నెహ్రూ బొమ్మ సెంటర్) చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థి గోవర్ధన్ గుంటూరు జిల్లా జట్టుకు ఎంపిక అయింది. గుంటూరు జిల్లా జట్టు ద్వారా రాష్ట్రస్థాయి పోటీల్లో ఈ విద్యార్థి పాల్గొననున్నారు. విద్యార్థి రాష్ట్ర వాలీబాల్ పోటీలకి ఎంపిక పట్ల ప్రధానోపా ధ్యాయులు భీమిరెడ్డి తాత రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యా ర్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడా రాణించటం మంచి పరిణామం అని చెప్పారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నదిలో యువకుడు గల్లంతు

ప్రజాశక్తి - అమరావతి

ఈరోజు సాయంత్రం 6.00 గంటలకు అమరావతి మండలం పొందుగల గ్రామం వద్ద కృష్ణ నదిలో స్థానానికి దిగిన ఇడ్ల శంకర్(38) గల్లంతయ్యారు. తాడికొండ మండలం పొన్నె కల్లు గ్రామానికి చెందిన కృష్ణ పొందుగల గ్రామంలో వారి బంధువుల ఇంటికి వచ్చాడు. నీటి ప్రవాహం ఉండటం వల్ల మృతదేహం లభించలేదు.

GENERAL NOTICE

IN THE COURT OF THE HON'BLE PRL. DIST. JUDGE :: GUNTUR

G.W.O.P. No. 1658/2025

Between:

Borra Rani, W/o.(Llate)Srinivasa Reddy, Door No.2-22, Lachanagudipudi Village, Tadikonda Mandal, Guntur District. ...Petitioner

And

Nil. ...Respondents

పై నెంబరు ఒ.పి.లోని పిటీషనరు తన మైనరు కుమారులు అయిన బొర్రా సాయికుమార్ రెడ్డి మరియు బొర్రా లీలా ప్రవీణ్‌కుమార్ రెడ్డి యొక్క బాగోగులు, పోషణ వగైరాలు కొరకు మైనర్ల తాలూకు వాటా ఆస్తిని అమ్ముటకు పర్మిషన్ కోరుచూ దాఖలుచేయగా సదరు పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉంటే తెలుపుకొన వలసినదిగా కోరుచూ శ్రీ కోర్టు వారు జనరల్‌నోటీసు నిమిత్తం **ది.26-12-2025**కి వాయిదావేసినారు. కావున వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట హాజరై వారికిగల ఆక్షేపణలు, అభ్యంతరములు తెలుపుకొనగలరని యావన్మందికీ తెలియజేయడమైనది.

Schedule:Item No.1: Guntur Dt., Tadikonda Sub-Dt., Tadikonda Revenue(Md), Lachanagudipudi (V),Panchayat, Lachanagudipudi(V) in D.No. 27/1, to an extent of Ac.4-16 cents in which an extent of Ac.0-40 cents of land is being bounded by:**East:**Land of Borra China Venkata Reddy; **South:**Land of Borra Krishna Reddy;**West:**Land of Borra Yedukondalu Reddy;**North:**Land of Borra Srinivasa Reddy;Within these boundaries an extent of Ac.0-40 cents or 0.16 hectors of Seri land.

Item No.2:untur Dt., Tadikonda Sub-Dt., Tadikonda Revenue(Md), Lachanagudipudi(V), Panchayat, Lachanagudipudi(V) in D.No. 133/2, to an extent of Ac.6-38 cents in which an extent of Ac.0-88 cents of land is being bounded by: **East:** Land of Kalavakallu Gopi Krishna;**South:**Land of B-Schedule,**West:**Land of Reddy Suribabu; **North:**Land of D-schedule;Within these boundaries an extent of Ac.0-88 cents or 0.352 hectors of Seri land.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:**26-12-2025.**

టి. ఆనంద శ్రీనివాసరావు, బండారు సాయిబాబు,
పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు, సెల్: 8106931189

మహారాజశ్రీ తెనాలి 11వ అదనపు జిల్లా జడ్జి, వారి కోర్టు, తెనాలి ఇ.పి.నెం. 220/2019 ఇన్ ఓ.యస్.నెం. 66/2013

బిట్వీన్:

జూలకంటి నాగలక్ష్మి .... డి.హెచ్.ఆర్.

ఎదిరి

గాదె అరుణ .... జె.డి.ఆర్.

ఆర్డర్ 21, రూలు 66 నోటీసు టు జె.డి.ఆర్.

శ్రీమతి గాదె అరుణ,

భర్త కోటిరెడ్డి, తండ్రి గుదిబండి పరశురామరెడ్డి

ప్రస్తుత నివాసం :

కేరాఫ్ గుదిబండి పరశురామరెడ్డి

కొల్లిపర గ్రామం & మండలం గుంటూరు జిల్లా.

పై నెంబరు ఇ.పి.లో డి.హెచ్.ఆర్. మీమీద ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్తిని ఎటాచ్మెంటు చేసి, దరిమిలా 66 నోటీసు జారీ చేయు నిమిత్తము కోర్టువారు ఆర్డరు వేసిన తదుపరి డి.హెచ్.ఆర్. మీ అడ్రసుకు సమన్లు జారీ చేయుటకు బత్తా కట్టిననూ మీరు నోటీసులు తీసుకొనక, కాలయాపన చేసి వున్నందున పై కోర్టువారు మీకు 66 నోటీసు జారీ అగుట కొరకు పేపర్ పబ్లికేషన్ ద్వారా ప్రజాశక్తి తెనాలి అడిషన్కు ఆర్డరు వేసి వున్నారు. కావున ఈ నోటీసు పబ్లిష్ అయిన తరువాత వాయిదా రోజున మీరు స్వయముగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ, పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది.లేనియెడల మీ పరోక్షమందు పై ఇ.పి. తీర్మానించబడును.

//శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము//

వాయిదా తేది: **22-12-2025**

ఇట్లు

తేది : 15-12-2025. **యం. వేణుగోపాలరావు**
డిహెచ్ఆర్ తరుపు న్యాయవాది.
తెనాలి, గుంటూరు జిల్లా.

సిఐటియు అఖిలభారత మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - చేబ్రోలు

సోమవారం సిఐటియు అఖిలభారత మహా సభలు జయప్రదం చేయాలని కోరుతూ నారాకోడూరులో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత మహాసభలు మొదటి సారి మన రాష్ట్రంలో విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరుగుతున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, వర్కర్ల కు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలు ముగింపు రోజు జనవరి 4వ తేదీన భారీ బహిరంగ సభకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్ రత్న మంజుల, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఉషారాణి, అరుణ, ప్రభావతి, పద్మ, సుప్రియ, దీనకుమారి, కట్టా సంగీతరావు, పెరికల స్టాలిన్ పాల్గొన్నారు.

స్వగ్రామానికి చైతన్య మృతదేహం

ప్రజాశక్తి - కొల్లిపర

కొల్లిపర మండలం చెముడుబాడు పాలెం గ్రామానికి చెందిన చైతన్య (22) ఈనెల 12వ తేదీ కన్య స్వామిగా అయ్యప్ప స్వామి ఆల యంలో గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయ్యప్ప స్వామి వారి ఆలయ కమిటీ, ప్రత్యేక వాహనంలో ఈరోజు స్వగ్రామం చెముడుబాడు పాలెం తీసుకు వచ్చారని తెలిపారు.

మహా రాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఐ.పి నెం. 78/2025

Between:

తిప్పిరెడ్డి మహేశ్వర రెడ్డి ... పిటిషనరు

మరియు

1. పమ్మి పేరి రెడ్డి
2. పుట్లూరి నెమలి రెడ్డి
3. ఎల్. విద్యా సాగర్
4. కొణతం అంజి రెడ్డి
5. నిమ్మల కోటి రెడ్డి
6. యామని వాసు
7. యలగా అప్పన్న
8. జాజుల శ్రీనివాస రెడ్డి
9. గుణ్ణంరెడ్డి అజయ్ రెడ్డి
10. చల్లా రంగా రెడ్డి
11. డి. హరి బాబు
12. తిప్పిరెడ్డి రంగా రెడ్డి
13. తిప్పిరెడ్డి శివా రెడ్డి
14. గోళ్ళ వెంకటరామి రెడ్డి .... రెస్పాడెంట్స్

పై నెంబరు ఐ.పి లో మీకు గల ఆక్షేపనలు తెలుపుకొనుటకు శ్రీ కోర్టు వారు ది 31-12-2025 వ తేదీనకు వాయిదా వేసినారు. సదరు వాయిదా రోజు ఉదయం 10 : 30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ఆక్షేపనలు తెలుపుకొనవలసి యున్నది. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది : **31-12-2025.** ఇట్లు,

కరణం కాశీ విశ్వనాథ్,
చల్లా అనిల్ కుమార్,
పిటీషనరు తరుపు న్యాయవాదులు.
ఫోన్: 9491934312.

బ్యాంక్ ఆఫ్ బరోడా

మంగళగిరి బ్రాంచి, గుంటూరు జిల్లా.

ఋణగ్రహీతకు బకాయి తిరిగి చెల్లించమని అడ్వాన్స్ నోటీసు

డియర్ సార్ / మేడమ్,

ఋణగ్రహీత: ప్రత్తిపాటి ప్రభు కుమార్, తండ్రి: క్రుపారావు, డి.నెం.15-63/1, నర్మదాపురం, తాడేపల్లి, గుంటూరు-522503.

రీ: మీ బంగారు ఆభరణాల లోన్ అకౌంట్ నెం. 54120600006891

ఎన్.పి.ఏ తేది: 08.11.2023, బకాయి మొత్తం: ది. 03.12.2025 నాటికి రూ. 69,949/- + వర్తించని మరియు సర్వీసు చేయని వడ్డీ + ఏవైనా ఉంటే ఇతర ఛార్జీలు, వడ్డీ రేటు: **2%** సంవత్సరానికి.

మేము మీకు తెలియజేయునది ఏమనగా, మీరు గడువు తేదీలోగా బకాయిలు చెల్లించనందున, పైన పేర్కొన్న మీ ఋణ ఖాతా పైన పేర్కొన్న తేదీలలో నిరర్థక ఆస్తిగా (NPA) పరిగణించబడింది.

అందువల్ల, పైన పేర్కొన్న తేదీలలో నిరర్థక ఆస్తిగా మారిన పైన పేర్కొన్న మొత్తాలు మరియు వర్తింపజేయని వడ్డీని, ఆ తేదీ నుండి చెల్లింపు వరకు పైన పేర్కొన్న వార్షిక వడ్డీ రేటుతో, అదనపు వడ్డీతో కలిపి, సంబంధిత నోటీసు తేదీ నుండి 21 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరడమైనది.

మీరు మా వద్ద తాకట్టు పెట్టిన బంగారాన్ని బహిరంగ వేలం లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా విక్రయించుకోవచ్చు. ఇతర వివరాల కోసం దయచేసి: బ్రాంచ్ మేనేజర్, **మంగళగిరి బ్రాంచి, గుంటూరు జిల్లా** వారిని సంప్రదించండి.

తేది: 03-12-2025, స్థలం: మంగళగిరి బ్రాంచి మేనేజర్

విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన లారీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఇసుక టిప్పర్ లారీ అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటన సత్తెనపల్లి మండలం నందిగామ ఎస్సీ కాలనీ సమీపంలో సోమవారం జరిగింది. లారీ డ్రైవర్ మద్యం మత్తులో స్తంభాన్ని ఢీకొ ట్టాడు. లారీ డ్రైవర్‌ను సత్తెనపల్లి రూరల్ పోలీసులకు అప్పగించారు.

పోలీసుల అదుపులో జూదరులు

ప్రజాశక్తి - నకరికల్లు

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఏడు గురిని అదుపులోకి తీసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై సతీష్ వివరాల ప్రకారం గుండ్లపల్లిలోని మాహ లక్ష్మమ్మ చెట్టు దగ్గర పేకాడు తున్నారని సమా చా రం మేరకు దాడి చేసి ఏడు గురిని అదుపు లోకి తీసుకొని వారి నుంచి రూ. 3510 స్వాధీ నం చేసుకున్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

మా క్లయింటు దేవరపల్లి చార్లీ, తండ్రి రత్నం గుంటూరు సిటీ, శ్రీనగర్, 3వ లైన్. నా పేరుమీద గుంటూరు డి ॥ గుంటూరు సబ్ డి॥ లో చేరిన రెడ్డిపాలెం పంచాయతీలో చేరిన గుంటూరు శివారు రెడ్డిపాలెం గ్రామం తాలూకా డి.నెంబరు. 251/ఎ, య.1-63 సెంట్లు, డి. నెంబరు 251/బి య.1-91 సెంట్లు, డి. నెంబరు 253/ఎ య.1-09 సెంట్లు,డి. నెంబరు 253/డి య.1-15 సెంట్లు, వెరసి య 3-28 సెంట్లు భూమిలో నాకు హక్కు కలిగిన 342 చదరపు గజాలు ఖాళీ స్థలం ప్లాటు ఉన్నది. ఆ స్థలముకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 9288/1993 కి సంబంధించిన రెండు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ నెంబర్స్ 5352/1968 మరియు 3834/1968 అన్నింటినీ కవర్లో పెట్టుకొని ద్విచక్ర వాహనంపై బయలుదేరి శ్రీనగర్ , 3వ లైన్ నుండి ఇన్నరరింగ్ రోడ్ మీదగా RTO OFFICE వైపు వెళు ్త మార్గమధ్యంలో నేను డాక్యుమెంట్స్ నీ పోగొట్టుకున్నాను తిరిగి ఎంత వెతికినా దొరకలేదు. దొరికిన వారు ఈ కింది నెంబర్ కి తెలియజేయగలరు.

ఇట్లు

T.Ashok Babu
Advocate
Cell no : 8074684722

మహారాజశ్రీ నరసరావుపేట అడిషినల్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్టు నందు.

E.P No:26/2024 in O.S No:50/2022

Between:

మక్కెన శ్రీనివాసరావు ...DHR

Vs

ఆకుల సత్యనారాయణ S/o పాండురంగారావు, ప్రభుత్వ ఉద్యోగం R/o Flot No:202, వెన్నెల హైట్స్, వజ్రా టవర్స్ ప్రక్కన రామిరెడ్డి పేట నరసరావుపేట పట్టణం పల్నాడు జిల్లా. ...J.Drs

ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని పైకోర్టు వారి ఎదుట ది. 2-01-2026న ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గం.ల లోపు బహిరంగముగా వేలం వేయబడును. వేలం పాడదలచిన వారు పైకోర్టు వారి ఎదుట హాజరై పాడుకొనవచ్చును

A : SCHEDULE

Narasaraopet RD and SRD of Palnadu District, Narasaraopet Municipal Limits, Ramireddypet, Narasaraopet Municipal Old Ward No.4, New Ward No.8, Present New Ward No.9, Old S. No. 444/D, an extent of Ac.1-86 cents, Ts No.759, 759/11, Municipal Endorsement vide ROC No. 2528/2017/G1, TS No.759/11, Assessment No.1024028608 near Door No.11-13-60, in an extent of 1048-70 sq. yards of vacant site bounded by:

East: Property of Guruvulu and Subbareddy prop. Alankar Hotel=80-7

South: Properties of Komatineni Nasaraiah etc. 112

West: Municipal Road - 80-9

North: Property of Inaganti Krishna Peri Reddy etc. 122

B : SCHEDULE

Out of A schedule property, unspecified and undivided 1/20th share i.e. an extent of 52-435 sq. yards = 43-84 sq. meters of vacant site and construction i.e. Flat No.202, lying in Vennela Heights in an extent of 2000 sq. feet of site along with appurtenants bounded by:

East: Common Corridor

South: Open to sky

West: Open to sky

North: Open to sky

DHR విలువ Rs.20,00,000

అమీన విలువ Rs.45,00,000

నోట్ : షెడ్యూల్ దాకల ఆస్తి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నరసరావుపేట బ్రాంచ్ వారికి రూ 38,00,000 తనఖా కలదు.

(Subject To Mortgage)

శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం

వేలం తేదీ 2-01-2025

ఫరదర్ హియరింగ్ తేదీ 2-01-2025

ఇట్లు.

కొల్లిపల్లి కిరణ్ తేజ,
డిహెచ్ఆర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట,
Cell No: 9885047505.

డాక్యుమెంట్లు పోయినవి

బిల్లా శాంతి ప్రియ భర్త బిల్లా జాన్ సన్ బాబు అను నేను ముప్పాళ్ళ మండలం,లంకెలకూరపాడు గ్రామ నివాసితురాలును. లంకెలకూరపాడు రెవెన్యూ పరిధిలోని లంకెలకూరపాడు గ్రామంలో నాకు చెందిన డాక్యుమెంట్ నెంబర్ 3075/2023 సంబంధించి సర్వే నెంబర్ 106-3ఎ1 కు సంబంధించి 0.37 1/2 న్నర సెంట్ల వ్యవసాయ భూమికి సంబంధించిన దస్తావేజు మరియు దాని యొక్క లింక్ దస్తావేజు 4045/2016 లంకెలకూరపాడు గ్రామం నుండి ముప్పాళ్ళకు జిరాక్స్ ల నిమిత్తం ఆటోలో వస్తుండగా ఎక్కడో పోయినవి. దయచేసి ఎవరికైనా దొరికిన యెడల నాకు సమాచారం ఇవ్వగలరని లేదా నా ఫోన్ నంబర్ 8008094125 కు సంప్రదించగలరని మనవి

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE KANDUKUR

O.S No:137/2016

Kallu chinnpareddy And Others... Plaintiffs

V/s

Kallu Chirra Reddy And Others ..... Defendants

To,

D 10) Zaddu Koti Reddy
S/o Late Koti Reddy,

D 11) Zaddu Koteswara Rao
S/o Late Koti Reddy.

D 12) Zaddu Venkata Reddy
S/o Late Koti Reddy

D 15) Yeruva Narayanamma W/o Narayanaya Reddy D/o Late Koti Reddy

D 10, D 11, D 12, D 15: ADRESS

R/o indira Nagar, sattenapalle Road, opposite government school, near YSR statue, Narasaraopet town and mandalam, Guntur district (Palnadu district) A.P

నెంబర్ న వాదులు మీ మీద దావా పరిహారములకు డిక్రీ కోరుతూ దావా దాఖలు చేసినందుకు మీకు దావా సమన్లు మీ నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 23-12-2025 కు వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా తేదీన 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందు మూలంగా తెలియజేయడ మైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం

వాయిదా ది.**23-12-2025**

ఇట్లు

వై.సాంబశివరావు, M.com BL,
వాది తరపు న్యాయవాది,
కందుకూరు ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 376/2024

Between:

కోటి శివ **...వాది**

Vs

మండూరి సుముద్రాని & మరియొకరు

...ప్రతివాదులు

To:

D1. మండూరి సుముద్రాని, భర్త హరిసత్యనారాయణ, గృహిణి, R/o. క్వార్టర్ నంబర్. 3, రేల్వే ఆఫీసర్స్ కాలనీ, DRM ఆఫీస్ కాంపౌండ్, గుంటూరు పట్టణము మరియు జిల్లా, గుంటూరు DMC.

D2. గండి చంద్రకుమారి, భర్త వీరయ్య, R/o. డోర్ నెంబరు 10-7-18, కరణం గారి వీధి, పేరాల గ్రామం, చీరాల మండలం, బాపట్ల జిల్లా, చీరాల DMC.

పై నెంబరు దావాలోని ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు వారు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా సమన్లు జారీ చేయడమైనది.

మీరు ది. 24.12.2025 తేదీన ఉదయం గం. 10.30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలను తెలియపరచుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

- ❖ కోర్టువారి అనుమతితో....
- ❖ వాయిదా తేది: 24.12.2025

సం/- పి. సుధాకర రావు,
న్యాయవాది, చీరాల
ఫోన్ నెంబరు: 9440873409

అండర్-17 హాకీ జాతీయ స్థాయి పోటీలకు లక్ష్మి ఎంపిక

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

లక్ష్మిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నెల్లూరులో ఏ సి సుబ్బారెడ్డి స్టేడి యంలో ఈనెల 11, 12,13 తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీలలో ప్రత్తి పాడు మండల పరిధి లోని యనమదల జిల్లా పరిషత్ పాఠశాల విద్యా ర్థిని కొమిసెట్టి అంబికా లక్ష్మీ జాతీయ స్థాయికి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు గంగా ధరరావు తెలిపారు. ఆమె జార్ఖండ్‌లోని రాంచీలో 2026 జనవరి 27 నుండి జరిగే జాతీయస్థాయి హాకీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

దావా సమన్లు

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE::GUNTUR

O.S.No.242/2024

Between :

Canara Bank (e- Syndicate Bank), Guntur Main II Branch, Guntur, rep. by its Senior Manager ⎕⎕Plaintiff

And

M/s Vennela Ladies Hostel,Rep.by it⎕s Prop.Ravuri Anjamma& Others ⎕.Defendants

To,

D-1. M/s. Vennela Ladies Hostel, Rep. by its Prop. Ravuri Anjamma, W/o. Ravuri Mohan Rao. (Borrower), R/o. D.No.26-3-334, Ashok Nagar, 4/3, Ward 38, Guntur - 522006

D-2: Ravuri Anjamma, W/o. Ravuri Mohan Rao. (Borrower),R/o. Dr.No.29-6-618, 2/15 Brodipet, Guntur-522002.

D-3: Damarla Sivanarayana, S/o. Bapaiah. (Guarantor),R/o. Dr.No.4-22-61D, Muthyala Reddy Nagar, 4th Lane, Koretipadu, Guntur-522002.

పై నెంబరు దావాలో వాది, బ్యాంక్ వారికి రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు వారి నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:02-01-2026 కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున ఉ॥గం॥10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:**02-01-2026**

శానం పద్మజ,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DEVISION) GUNTUR

O.S No.179/2024

Between:

Canara Bank Rep. It⎕s Chife Manegar .... Plaintiff

And

Vulli Malleswari And Others ... Defendant

To:

D1 : Vulli Malleswari W/o Srinivasa Rao, Hindu , Resident of Doo.No. 19-18-42 Sugali Colony, Hussain Nagar, 2nd line Guntur, Guntur Town.

NOTICE

పై నెంబరు దావాను వాది అయిన కెనరా బ్యాంకు వారి నుండి ప్రతివాదులు వ్యాపార నిమిత్తం తీసుకున్న బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా ఇందుపై అనేక పర్యాయములు ప్రతివాదులకు కోర్టువారి నుండి నోటిసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై కోర్టువారి అదేశాల మేరకు మీకు తెలియజేయునది. ఏమనగా పై నెంబరు దావా ది 30-12-2025కు వాయిదా అయిఉన్నాది. ఆరోజు ఉదయం 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, పరోక్షమున గానీ హాజరు కాబడి మీ ఆక్షేపణలు తెలుపవలసినది.లేని యడల మీకు పరోక్షంగా తీర్మానించబడును.

(By The Order Of The Court)

వాయిదా తేది: **30-12-2025** ఇట్లు

బి.వి. రామ్ ప్రసాద్
వాది తరుపున అడ్వకేట్
సెల్ నెం.8520978900

మహాసభ జయప్రదం కోసం సిఐటియు జెండాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : విశాఖపట్నంలో ఈనెల 31 నుండి వచ్చేనెల 4వ తేదీ వరకూ జరిగే సిఐటియు అఖిల భారత మహాసభ నేపథ్యంలో జయప్రదం కోసం పల్నాడు జిల్లా వ్యాప్తంగా వివిధ రంగాల కార్మికులు సిఐటియు జెండాలను సోమవారం ఆవిష్కరించారు. భాగంగా పిడుగురాళ్లలో కార్మిక, అంగన్వాడి, ఆశ, మున్సిపల్, రిక్షా ముఠా, సున్నం రంగాల కార్మికులు ఆయా ప్రాంతాల్లో జెండాలను ఆవిష్కరించారు. సిఐటియు మండల కన్వీనర్ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కేవలం నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందని, ఇవి కార్పొరేట్‌లకు లాభాలు చేకూర్చే విధంగా, కార్మికులను బానిసలుగా మార్చే విధంగా ఉన్నాయని అన్నారు. ఎనిమిది గంటల పని విధానానికి బదులుగా 12 గంటల పని విధానాన్ని తెచ్చారని, కార్మికులకు సమ్మె హక్కు, సంఘం పెట్టుకునే హక్కునూ హరిస్తున్నారని చెప్పారు. పైగా వీటిని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలుకు పూనుకుందని మండిపడ్డారు. ఈ సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో పోరాడతామని, అందులో భాగంగా పోరాటా కార్యాచరణను మహాసభలో నిర్ణయిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మాబుల, కోటేశ్వరరావు, కొండ, మాబు, రామకృష్ణ, బాబు, సాంబయ్య, మీరా, హరిబాబు, ఏడుకొండలు, గురవయ్య, నాగేశ్వరరావు, మరియమ్మ, హజర, వరలక్ష్మి, శ్రావణి, గురవయ్య, లక్ష్మి, సుజాత, నాగయ్య, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ : పట్టణంలోని 10 ప్రాంతాల్లో సిఐటియు జెండాలను వివిధ రంగాల కార్మికులు ఆవిష్కరించారు. రైల్వే స్టేషన్ సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, సిఐటియు కార్యాలయం, సుందరయ్య నగర్, ఎన్ఎస్‌పి కెనాల్ వెల్డింగ్ షాప్ వద్ద జెండాలను ఆవిష్కరించారు. నాయకులు బి.వెంకటేశ్వర్లు, ఎ.ఆంజనేయులు, ఆటో డ్రైవర్స్ కార్యదర్శి చాంద్‌బాష, పి.వెంకటప్పయ్య, నాసర్‌బి, తులసి, శంకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి : మండల కేంద్రమైన అమరావతిలో సిఐటియు జెండాను పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కె.రాంబాబు ఆవిష్కరించగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సూరిబాబు మాట్లాడారు. 4న విశాఖలో జరిగే భారీ కార్మిక ప్రదర్శన, బహిరంగ సభకు కార్మికులంతా తరలిరావాలన్నారు. యూనియన్ కార్యదర్శి జి.సతీష్, టి.సూరిబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల : మండలంలోని ముప్పాళ్ళ, మాదలలో సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. నాయకులు జి.బాలకృష్ణ, తిరుపతి ఏడుకొండలు, వై.సుబ్బారావు, శంకరరావు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నకరికల్లు : మండల కేంద్రమైన నకరికల్లుతోపాటు చేజర్ల, కుంకులగుంట గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించారు. సిఐటియు నాయకులు

భూలక్ష్మి, జి.వెంకటరమణ, టి.వాసు, సత్యనారాయణ, జి.కోటేశ్వరరావు, కె.వెంకటేశ్వర్లు, జి.పిచ్చారావు, ఇ.అప్పిరెడ్డి, లక్ష్మారెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, రవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ : పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పలు రంగాల కార్మికులు సిఐటియు జెండాలను ఆవిష్కరించగా సిఐటియు జిల్లా నాయకులు బి.మహేష్ మాట్లాడారు. కార్మిక వర్గ పరిరక్షణ కోసం, భవిష్యత్ కార్యాచరణ నిర్దేశించుకోవడానికి జరిగే సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా సెంటర్లో జెండాను ఆవిష్కరించారు. కెసిపి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కెసిపి కాలనీ రోడ్లో జెండాను ఆవిష్కరణ చేశారు. వెంకటరత్నం, సురేష్, కొమర రమణ సుధాకర్, అనసూర్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

లీప్ ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు సత్తెనపల్లి మండలం నందిగామ జెడ్‌పి పాఠశాలలో హెచ్ఎం కె.శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. మొదటి రోజు జరిగిన మ్యాచ్‌లలో సత్తెనపల్లి-పెదకూరపాడు జట్లు తలపడగా సత్తెనపల్లి జట్టు విజయం సాధించింది. క్రోసూరు-రాజుపాలెం మధ్య మ్యాచ్‌లో క్రోసూరు జట్టు విజేతగా నిలిచింది. అచ్చంపేట-నకరికల్లు, అమరావతి-ముప్పాళ్ల మండలాల జట్లు మంగళవారం తలపడనున్నాయి. కార్యక్రమంలో సత్తెనపల్లి మండల కో-ఆర్డినేటర్ లాకు పిచ్చయ్య, డివిజన్ కో-ఆర్డినేటర్ బి.అనిల్‌దత్త నాయక్, నిర్వాహకులు జి.సాంబశివరావు పిఇటిలు ఎ.చిన్నయ్య, శివరామకృష్ణ, వెంకటరాజు, కాశిరెడ్డి, వాసు పాల్గొన్నారు.

ఫ్యామిలీ సర్వేకు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి - మాచర్ల

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు పట్టణంలోని ప్రజలంతా సహకరించాలని మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు కోరారు. ఈ అంశంపై సచివాలయ కార్యదర్శులతో సమావేశమైన కమిషనర్ మాట్లాడుతూ సర్వే సందర్భంలో ప్రజలు తమకు సంబంధించిన కుల ధ్రువీకరణ, లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రాలను ముందుగానే సిద్ధంగా పెట్టుకోవాలని చెప్పారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత ఓటిపిను సర్వే సిబ్బందికి చెప్పాలన్నారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు సమర్థవంతంగా, పారదర్శకంగా అందించే వీలుంటుందని చెప్పారు.

పట్టణ ఎస్ఐగా రమేష్ బాధ్యతలు

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణ ఎస్ఐగా పి.రమేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామని, తాను గతంలో ఇక్కడ ట్రైనింగ్ ఎస్సైగా పనిచేసిన అనుభవం ఉండటంతో మాచర్ల పట్టణ పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు. ప్రజలు ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు ఉన్నప్పుడు నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తెలపాలన్నారు.

ఉపాధ్యాయుడు ఫిరోజ్ బాషాకు నాట్స్ పురస్కారం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 30 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, కవులను నాట్స్ ప్రతిభా పురస్కారాలకు ఎంపిక చేసింది. పురస్కారానికి తుమ్మలచెరువులోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల (మెయిన్) ఉపాధ్యాయులు షేక్ ఫిరోజ్ బాషా ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం. ఎం.కృష్ణప్రసాద్ సోమవారం తెలిపారు. ఫిరోజ్ బాషా విద్యార్థులకు అంకితభావంతో బోధిస్తూ, విద్యారంగంలో, ఉపాధ్యాయ వృత్తిలో చేస్తున్న విశేషమైన సేవలను, వినూత్నమైన కార్యక్రమాలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఫిరోజ్ బాషా ఇటీవల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ్‌రావు నుంచి ప్రశంసలు అందుకున్నారని చెప్పారు. గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వేదికగా బుధవారం జరిగే నాట్స్ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవంలో ఛైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, ప్రెసిడెంట్ మందాడి శ్రీహరి, కార్యక్రమ సమన్వయకర్త కెఎస్ లక్ష్మణరావు నుండి ఫిరోజ్ బాషా పురస్కారాన్ని అందుకోనున్నారని తెలిపారు. ఫిరోజ్ బాషాకు ఉపాధ్యాయులు, యుటిఎఫ్, జనవిజ్ఞాన వేదిక నాయకులు జి.విజయసారథి, షేక్ ఖాసింపీరా, షేక్ జమాల్, ఎన్.హనుమంతరావు, కెవిఎస్ఎన్ ప్రసాద్, ఎస్.మరియదాస్ శుభాకాంక్షలు తెలిపారు.

సిఆర్ఎం టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కల్చరల్లీ రెస్పాన్సివ్ మాథమాటిక్స్ టీచర్స్ (సీఆర్ఎంటీ)లను విద్యాశాఖలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం పట్టణంలో ఆత్మగౌరవ దీక్ష చేశారు. ఏపీ సీఆర్ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరమ్ ఆధ్వర్యంలో జిల్లాలోని 28 మండలాల నుంచి వచ్చిన సీఆర్ఎం టీచర్లు తొలుత స్టేషన్‌రోడ్డులోని గాంధీపార్కు ధర్నా చౌక్‌లో ధర్నా అనంతరం ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకొని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. తమలో ఏబీ క్లస్టర్ విధానం విరమించి పాత పద్ధతిలోనే కాంప్లెక్స్‌లో సీఆర్ఎంటీలను కొనసాగించాలని కోరారు. ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచి గ్రాట్యుటీ అమలు చేయాలని, సాధారణ మరణానికి రూ.10 లక్షలు, ప్రమాదవశాత్తు మరణానికి రూ.20 లక్షలు చెల్లించాలని, అర్హులైన వారి కుటుంబంలోని వ్యక్తులకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. ఎంటీఎస్ అమలుచేసి వేతనాలు పెంచాలని, కచ్చితమైన జాబ్ చార్ట్ అమలు చేయాలని, డీఎస్సీలో వెయిటేజ్ కల్పించాలని, ట్రావెలింగ్ అలవెన్స్, మెబిలిటీ గ్రాంట్‌లను పునరుద్ధరించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చినవ వారిలో నాయకులు ఖాసీంవలి, సక్రూనాయక్, రాంబాబు, భవానీ, విద్యాధరి, కీర్తి ఉన్నారు.

పవన్ మాట ప్రకారం.. కంప్యూటర్లు, పుస్తకాలు

శ్రీ శారద జెడ్‌పి పాఠశాలలో ప్రారంభించిన కలెక్టర్ తదితరులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని శ్రీశారద జెడ్‌పి పాఠశాలలో ఇటీవల జరిగిన మెగా పేరెంట్ టీచర్ సమావేశానికి హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కంప్యూటర్లు ఇస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదులో భాగంగా 25 కంప్యూటర్లను పంపగా వాటిని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా

వారు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ ప్రకటించిన 10 రోజుల్లోనే ఆయన సొంత నిధులతో వీటిని సమకూర్చారని, గ్రంథాలయానికి పుస్తకాలనూ పంపించారని అన్నారు. ఇందుకుగాను డిప్యూటీ సిఎంకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, ఇతర అధికారులు

ఎన్ఎస్‌పి స్థలాల్లో నిర్మాణాలకు మాస్టర్ ప్లాన్

ప్రజాశక్తి - వినుకొండ : పట్టణానికి తలమానికంగా ఉన్న ఎన్ఎస్‌పి స్థలంలో నిర్మాణాలు చేపట్టి ఆహ్లాదకరంగా ఆధ్యాత్మిక, వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దరమే కాకుండా పురపాలక సంఘం ఆదాయ వనరుగా మార్చాలన్న దృఢ సంకల్పంతో ఉన్నామని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో మున్సిపాలిటీకి బదలాయింపు జరిగిన 22 ఎకరాల ఎన్ఎస్‌పి స్థలంలో ప్రజా ప్రయోజనార్థం పట్టణానికి ప్రధాన కేంద్ర బిందువుగా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ మేరకు డిఆర్‌డిఎ, మున్సిపల్ ప్లానింగ్ అధికారులతో సోమవారం సమీక్షించారు. 22 ఎకరాల ప్రభుత్వ భూమిలో భవన నిర్మాణాల మాస్టర్ ప్లాన్‌ను అధికారులు వివరించారు. షాపింగ్ కాంప్లెక్స్, పార్క్, కళ్యాణ మండపాలు, ప్రభుత్వ కార్యాలయాల భవనాలు, బ్యాంకింగ్ సెక్టార్‌లతో పాటు ఉంటాయన్నారు.

వాడవాడలా ఎర్ర జెండాల రెపరెపలు

సిఐటియు జాతీయ మహాసభ జయప్రదం చేయాలని నాయకుల పిలుపు

మంగళగిరిలో

ఎర్రబాలెంలో

పెనుమాకలో

ఉండవల్లిలో

ప్రత్తిపాడులో

పెనుమాకలో

తుళ్లూరులో

గుండిమెడలో

తాడేపల్లిలో

ప్రజాశక్తి - మంగళగిరి

సిఐటియు జాతీయ మహాసభలు ఈనెల 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాలో వాడవాడలా కార్మికులు జెండాలు ఆవిష్కరించారు. జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు పిలుపిచ్చారు. మంగళగిరిలో సిఐటియు జెండాలను 10 సెంటర్లో ఆవిష్కరించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ చెంగయ్య, సిఐటియు సీనియర్ నాయకులు జె వి రాఘవులు, సిఐటియు నాయకులు వివి జవహర్లాల్, చేనేత కార్మిక సంఘం నాయకులు డోకుపర్తి రామారావు జెండాలను ఆవిష్కరించారు. సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ, ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాజధానిలోని పలు గ్రామాల్లో సిఐటియు జెండాలను ఆవిష్కరించాలని రాజధానిడివిజన్ నాయకులు ఎం రవి తెలిపారు. ఎర్రబాలెంలో, పంచాయతీ కార్యాలయం వద్ద, ఉండవల్లి, పెనుమాక గ్రామాలలో ఈ ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. జనవరి 4వ తేదీన విశాఖలో లక్షలాది మందితో కార్మిక మహా ర్యాలీ జరుగుతుందని, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపిచ్చారు.

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని సుందరయ్య కాలనీలో సిఐటియు ఆధ్వర్యంలో శంకర్ కంటి హాస్పిటల్ వద్ద ఆటో స్టాండ్, పెదకాకాని సెంటర్ లో ఆటో స్టాండ్,క్యాన్సర్ హాస్పిటల్ ఆటో స్టాండ్ వద్ద సిఐటియు పతాక ఆవిష్కరణలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ ప్రంగించారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘీభావనిధిని చిలువూరు గ్రామంలో వ్యవసాయ కార్మికుల వద్ద వసూలు చేయడం జరిగింది. ఈ సందరరేగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు వైజాగ్ లో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘీభావం నిధి వసూలు చేసి మహాసభకు పంపించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు నాయకులు వంకాయలపాటి రాణి, జెట్టి బాలరాజు ,దుర్గ ,జోజి తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో

ప్రజాశక్తి - తుళ్లూరు

విశాఖలో జరగనున్న సిఐటియు అఖిల భారత 18వ మహాసభ లను జయప్రదం చేయాలని కోరుతూ రాజధానిలో సిఐటియు జెండా ఆవిష్కరణ జరిగింది. సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విట్ యూనివర్సిటీ ఆటో స్టాండ్, తుళ్లూరు మండల కేంద్రమైన మదర్ దెరిస్సా ఆటో స్టాండ్ తుళ్లూరు లోని సిఐటియు కార్యాలయం వద్ద జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ కన్వీనర్ ఎం. భాగ్యరాజు , పిబాబురావు తదితరులు ప్రసంగించారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం కావాలని కోరుతూ తాడేపల్లి పట్టణంలో నాలుగు చోట్ల సిఐటియు పతకాలను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, సురేష్ రాజు ఎన్ దుర్గారావు, పాల్గొన్నారు. రాజధాని ముఖ ద్వారమైన ఉండవల్లి, పెనుమాక గ్రామపంచా యతీలో సీఐటీయూ పతకాలను ఆవిష్కరించారు. ఉండవల్లి పంచాయతీ కార్యాలయం వద్ద, అంబేద్కర్ నగర్, పెనుమాక లలో సిఐటియు ప తా కాలను మున్సిపల్ వర్కర్స్ నాయకులు ఆవల నారాయణ అంబేద్కర్ నగర్ ఎస్ రమేష్, పెనుమాక లో ఆర్ వేణు ఆవిష్కరించారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగు సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని, సిఐటియు తాడేపల్లి మండల కన్వీనర్ పల్లె కృష్ణ పిలుపునిచ్చారు. ఎంటిఎంసి పరిధిలోని గుండిమెడ గ్రామంలో సిఐటియు జెండాను ఆయన ఆవిష్కరించారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు లోని లావు వారి చెరువు వద్ద సి.ఐ.టి.యు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు డి రమేష్‌బాబు ప్రసంగించారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు లోని బస్టాండ్ సెంటర్ వద్ద ఆటో స్టాండ్ వద్ద జెండాను ప్రత్తిపాడు మండల అధ్యక్షులు కే జ్యోతి ఆవిష్కరించారు. ఈ సందరరేగా బి లక్ష్మణరావు మాట్లాడుతూ జాతీయ మహాసభ సందర్భంగా జనవరి 4 లక్షలాది మందితో బహిరంగసభ జరుగుతుంది,క ార్మికులు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు,స్కీమ్ వర్కర్లు, అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విట్ యూనివర్సిటీ ఆటో స్టాండ్, తుళ్లూరు మండల కేంద్రమైన మదర్ దెరిస్సా ఆటో స్టాండ్ తుళ్లూరు లోని సిఐటియు కార్యాలయం వద్ద జెండాలను ఎగురవేశారు. ఈ సందరరేగా సిఐటియు రాజధాని డివిజన్ కన్వీనర్ ఎం. భాగ్యరాజు ప్రసంగించారు.

పల్నాడులో పెట్రేగిన దొంగా-పోలీసు

అక్రమంగా వాహనాల కొనుగోలు

చిలకలూరిపేట ఎస్ఐ రహమాన్ సస్పెన్షన్‌తో అధికారుల్లో టెన్షన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చిలకలూరిపేటకు సమీపంలోని జాతీయ రహదారిపై ఈనెల 4న జరిగిన రోడ్డు ప్రమాదానికి కారకులైన ఐదుగురు వ్యక్తుల అరెస్టు తరువాత పోలీసు అధికారులలో కలకలం బయలు దేరింది. నరసరావుపేట ఎఎస్ఐ కుమార్డు ఎం.వెంకటనాయుడుతో సహా ఐదుగురు వ్యక్తులు అరెస్టు కాగా ఈ ముఠా చేసిన దోపిడీ, దొంగతనాల్లో కీలకమైన వాహనాలను పలువురు పోలీసు, రాజకీయ ప్రముఖులు కొనుగోలు చేశారు. వెంకటనాయుడికి సహకారం అందించిన చిలకలూరిపేట ఎస్ఐ రహమాన్ సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ రెండు ఘటనల వెనుక గత కొంత కాలంగా జరిగిన ఆర్థిక లావాదేవీలు పల్నాడు జిల్లాలో దొంగా-పోలీసు సంబంధాలను బహిర్గతం చేశాయి. గతనెల 4న చిలకలూరిపేటకు సమీపంలోని గణపవరం వద్ద జాతీయ రహదారిపై ఆగిఉన్న కంటైనర్‌ను కారు ఢీకొంది. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థుల మృతికి ఎఎస్ఐ కుమార్డుతో పాటు ఐదుగురిని పోలీసులు రెండు రోజుల క్రితం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఎఎస్ఐ కుమార్డు వెంకట నాయుడు నుంచి గతంలో పలువురు అధికారులు వాహనాలను కొనుగోలు చేశారు. ఈ వాహనాలో ఎక్కువగా వెంకటనాయుడు ముఠా దొంగతనాలు చేసి తెచ్చినవేనని తెలిసింది. వెంకట నాయుడు తక్కువ ధరకు కార్లను తీసుకు వచ్చి కొంత మంది దిగువస్థాయి అధికారులు, సిబ్బంది ద్వారా సిఐ, ఎస్ఐలు, ఇతర అధికారులకు విక్రయించినట్టు తెలిసింది. వెంకటనాయుడు ముఠాలోని ఐదుగురు నిందితులతో పాటు తాజాగా మరికొంత మంది కలిసి ఇతర రాష్ట్రాల్లో అపహరించిన వాహనాలను పోలీసు అధికారులు కొనుగోలు చేసినట్టు పల్నాడు జిల్లాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. అలాగే ప్రజా ప్రతినిధుల సహాయకులకు, వారి అనుచరులకు కూడా ఈ కార్లు విక్రయించినట్టు తెలుస్తోంది. ఈనేపథ్యంలో రెండు రోజుల క్రితం సస్పెండ్ అయిన చిలకలూరిపేట ఎస్ఐ రహంతుల్లా నుంచి ఇప్పటికే అధికారులు నాలుగు వాహనాలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. వెంకటనాయుడు ముఠాలో సభ్యులు భాను, అంజి వాహనాల విక్రయించడంలో కీలకమని తెలిసింది. వీరు ఇంకా అరెస్టు కాలేదు. వెంకట నాయుడు రవాణా శాఖ అధికారి అవతారం ఎత్తి చేసిన అరాచకాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. అతని వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరగాలని ప్రజలు కోరుతున్నారు.

పొట్టిశ్రీరాములుకు ఘన నివాళులు

ప్రజావక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి ఘన నివాళులు అర్పించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర అవతరణకు ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు చేసిన సేవలు శ్లాఘనీయం అన్నారు. ఎస్పితో పాటు పలువురు పోలీసు అధికారులు పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించి అమరజీవికి తమ గౌరవాన్ని చాటుకున్నారు.ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన పొట్టి శ్రీరాములు సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. ఆయన త్యాగం వల్లనే నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూపుదిద్దుకుందని తెలిపారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) జి.వి. రమణమూర్తి, కార్యాలయ ఎస్బి డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ అలహరి శ్రీనివాస్, సీఐ అల్తాప్ హుస్సేన్, ఆర్ఐలు సురేష్ గారు, శ్రీహరి రెడ్డి, శివ రామకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్ధార్ కార్యాలయం పునః ప్రారంభం

శిలాఫలకం ఆవిష్కరణలో మంత్రి, జెసి, ఐజి తదితరులు

ప్రజాశక్తి - తెనాలి

సంస్కరణలు సమయస్ఫూర్తితోనే సాధ్యమని, వాటిని చిత్తశుద్ధితో చేపట్టిన తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ అభినందనీయులని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సోమవారం ఆధునీకరించిన తెనాలి తహశీల్దార్ కార్యాలయం పునః ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీ, వెయిటింగ్ హాల్, కాన్ఫరేన్స్ హాల్, ఫౌంటెన్తో ఏర్పాటుచేసిన లాన్ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మనోహర్ మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయాన్ని ఆధునికరించి ప్రజాభవనంగా మార్చారని కొనియాడారు. ప్రభుత్వ కార్యాలయం పట్ల ప్రజలకు మంచి భావం కలిగేలా రూపొందించారని చెప్పారు. బాధ్యతాయుతంగా పనిచేసిన అధికారుల తీరు భావితరాలలో స్ఫూర్తి నింపాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ మాట్లాడుతూ నిరంతర శ్రమతో కార్యాలయాన్ని ఆధునీకరించడం ఒక వంతైతే, దాని నిర్వహణ బాధ్యత సమిష్టిగా పాటించాలని అన్నారు. అదేవిధంగా మంత్రి సమక్షంలో ధాన్యం కొనుగోలు లక్ష్యాలు, దాని పురోగతిని వివరించారు. రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో సంస్కరణలకు తగిన రీతిలో సిబ్బందికి శిక్షణ కూడా అవసరమని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయాల అభివృద్ధికి తెనాలి కార్యాలయం నాంది పలుకుతుందని, దానికి చొరవ చూపిన తాసిల్దార్, దాతలను ఆయన అభినందించారు. తాహశీల్దార్ కె.వి గోపాలకృష్ణ మాట్లాడుతూ కార్యాలయం ఆధునీకరణకు దారి తీసిన పరిస్థితులను వివరించారు. మంత్రి మనోహర్ స్ఫూర్తితోనే అభివృద్ధి సాధ్యపడిందని అన్నారు. గతంలో కార్యాలయ పరిస్థితిని, ఆధునీకరణ అనంతరం పరిణామాలను ఆడియో రూపంలో ప్రదర్శించారు. దాత సూర్యదేవర పవన్ కుమార్ ను అభినందించారు. కార్యక్రమంలో గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్టి త్రిపాఠి, డీఎస్ఓ కోమలి, సబ్ కలెక్టర్ సంజన సింహ, కమిషనర్ జె రామ అప్పలనాయుడు, రెవెన్యూ అసోసియేషన్ కార్యదర్శి రాజేష్, రిటైర్డ్ ఆర్డీవో షేక్ ఇస్మాయిల్ ,మహిళా కమిషన్ రాష్ట్ర మాజీ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి, నటరాజ్ జ్యూయలర్స్ అధినేత కొత్తమాసు కుమార్, డాక్టర్ డి శారద తదితరులు పాల్గొన్నారు.

100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమం

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు మండలం ఆవులవారిపాలెంలో ప్రజల వద్దకు 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తమ పొలం ఆన్లైన్ సమస్యను రైతు మాదాసు సాంబయ్య ఎమ్మెల్యేకు తెలిపారు. తక్షణమే ఎమ్మార్వోతో మాట్లాడి సమస్యను ఎమ్మెల్యే పరిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం, గ్రామాలలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పని చేస్తామన్నారు. సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తితో ఉన్నారన్నారు. గుంటూరు మిర్చియార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివ రెడ్డి, ఎమ్మార్వో వి వి నాగరాజు, ఎండిఓ రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఖోఖో స్టేట్ మీట్‌కి వాగ్దేవి విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14న నకరికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఖోఖో పోటీలలో ఎనిమిది మంది వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రాతినిధ్యం వహించగా వారిలో గుంటూరు జిల్లా జట్టుకు ముగ్గురు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18-20వ తేదీలలో ప్రకాశం జిల్లాలో జరగనున్న జూనీయర్ విభాగంలో తమ కళాశాలకు చెందిన కె. శ్రీనివాసరావు, పి.నవీన్, 24 నుండి 26 వరకు గుడి వాడలో జరగనున్న పోటీలలో సీనియర్ విభాగంలో పి.తిరుపతమ్మ అంతర్ జిల్లాల ఖోఖో స్టేట్ మీట్‌కు ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. కళాశాల సెక్రటరీ, కరస్పాడెంట్ ఆర్.శ్రీనివాసరావు, కళాశాల డైరక్టర్లు కె. రామకోటేశ్వరరావు, కె. రాజేంద్రప్రసాద్, పి. కృష్ణారావు, పివి. అచ్యుతరావు, ఫిజికల్ డైరెక్టర్ ఆర్. ఆంజనేయులు విద్యార్థులను అభినందించారు.

కేక్ కట్ చేస్తున్న రాజ్యలక్ష్మి, తదితరులు

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలోని బాగ్స్ మెమోరియల్ సెంటినరి బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం రాత్రి నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎ.పి. రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జాయింట్ సెక్రటరీ రాజ్యలక్ష్మి మాట్లాడారు. క్రిస్మస్ ప్రతి ఒక్కరి కుటుంబంలో శాంతి, సమాధానం, సమృద్ధి నింపాలని అన్నారు. ప్రత్యేక అతిథులు రిటైర్డ్ జిల్లా జడ్జి గనుపల్లి జ్ఞాన సువర్ణరాజు, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ విజయపాల్, రెవ. డాక్టర్ గుజ్జర్లపూడి శరత్‌కుమార్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. రెవ. జె. ఇశ్రాయేలు క్రిస్మస్ వర్తమానాన్ని వివరించారు. 2026 నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. క్రిస్మస్ కేకును కట్ చేశారు. సంఘ అధ్యక్షుడు గుజ్జర్లపూడి స్కైలాబ్, ఉపాధ్యక్షుడు గుజ్జర్లపూడి చంద్రకాంత్, కార్యదర్శి కూచిపూడి మోజెస్ ఆనిరాజ్, సంయుక్త కార్యదర్శి బంకా కిషోర్‌బాబు, కోశాధికారి జి. రవిరాజు, స్త్రీల సమాజం సభ్యులు పాల్గొన్నారు.

నాదెండ్ల ఎస్సైగా వెంకటేశ్వర రావు

ప్రజాశక్తి - నాదెండ్ల

నాదెండ్ల నూతన ఎస్సైగా ఆర్. వెంకటేశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గత ప్రభు త్వంలో గ్రామ సచివాలయ ఉద్యోగిగా ఎంపికై, యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామ సచివాలయంలో ఇంజనీరింగ్ సహాయకులుగా పని చేస్తూ, ఈ ప్రభుత్వంలో ఎస్సైగా ఎంపికయ్యారు. స్టేషను సిబ్బంది ఆయన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు గ్రామ సచివాలయాల సిబ్బంది వెంకటేశ్వర రావును కలిసి అభినందనలు తెలిపారు.

పొట్టి శ్రీరాములుకు నివాళి అర్పిస్తున్న కలెక్టర్, తదితరులు

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తెలుగు ప్రజల ఆత్మ గౌరవ ప్రతీక, ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన త్యాగాలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి కలెక్టర్ కృతిక శుక్లా, నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ అధ్యక్షతన డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ-పల్నాడు జిల్లా డిసిప్లినరి కమిటీ సమావేశం జరిగింది. నరసరావుపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఫిర్యాదులను డాక్టర్ జి. చంద్రశేఖర్ కలెక్టర్ కృతిక శుక్లా, కమిటి సభ్యులకు వివరించారు. అందులో భాగంగా ఆసుపత్రిలో పేషెంట్ల నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై జరిమానా విధించారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ బి.రవి, డాక్టర్ యం. ప్రసూనా, ఎన్టీఆర్ వైద్య సేవ, జిల్లా కో ఆర్డినే టర్ డాక్టర్ జి. చంద్ర శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు. కాగా సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.

పొలం ఆక్రమించారు... ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారు

వారసత్వంగా తమకు చెందాల్సిన 4.22 సెంట్ల పొలాన్ని గ్రామానికి చెందిన వీరగంధం వెంకట రత్నం అలియాస్ రత్తయ్య తమ పేరిట వెబ్ ల్యాండ్‌లో నమోదు చేసుకున్నారనీ, ఈ విషయం రెవిన్యూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో వెంకట రత్నం, అతని కుటుంబ సభ్యులు అజయ్, మక్కెన శ్రీను, గ్రామ సర్పంచ్ ఆనంద్, తనపై, తన కుటుంబ సభ్యులపై తహశీల్దార్ కార్యాలయం ఎదుట దాడికి పాల్పడ్డారని వినుకొండ మండలం ఉమ్మడివరం గ్రామానికి చెందిన ముండ్రు వెంకటేశ్వరరావు సోమవారం కలెక్టరేట్‌లో ఎస్‌పి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వినుకొండ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే తోట చంద్రయ్యకు పట్టిన గతి పడుతుందని నిర్దాక్షిణ్యంగా చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని తనకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని వేడు కున్నారు.

ఎమ్మెల్యేకి నమస్కారం చేయలేదని పెన్షన్ తొలగించారు

ఎమ్మెల్యే హెూదాలో 2022లో తమ గ్రామానికి వచ్చిన నాటి ఎమ్మెల్యే ప్రస్తుత వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గ్రామానికి వచ్చినపుడు తనకు నమస్కారం చేయలేదని మనసులో పెట్టుకుని ఉద్దేశ్యపూర్వ కంగా పెన్షన్ తొలగించారనీ, అప్పటి నుంచి అధికారుల చుట్టూ తిరిగినా పెన్షన్ మంజూరు చేయలేదని నూజెండ్ల మండలం ములకలూరు గ్రామానికి చెందిన 80 ఏళ్ల వ ద్ధుడు ఎం.రాముడు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తన పట్ల దయ ఉంచి పెన్షన్ మంజూరు చేయాలని వేడుకున్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలో కునాల నాగరాజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ షరీఫ్ పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ షరీఫ్ మాట్లాడారు. నివాళులు అర్పించిన వారు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ హక్కుల పరి రక్షణ సమితి రాష్ట్ర హానరబుల్ చైర్మన్ సేవరత్న గార్లపాటి దాసు పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలక భాస్కర రావు, పెదకూరపాడు నియోజకవర్గ కన్వీనర్ కె.అచ్యుత రావు, షేక్ మస్తాన్, (వాచీలు) దుగ్గి జాన్‌రిచర్డ్స్ (చిన్న బాబు). ఊటుకూరి క్రీస్తు రాజు, జె.బాబు ఉన్నారు.

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కూటమి ప్రభుత్వ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు నివాళులు అర్పించారు. కూటమి నాయకులు మాట్లాడారు. పిడుగురాళ్ల పట్టణ తెలుగు దేశం, జనసేన, బీజేపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణ ఆర్య వైశ్య సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములుకు సోమవారం నివాళులు అర్పించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు మాట్లాడారు. ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు (కొండలు) ఆర్యవైశ్య నాయకులు దివ్వెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈ - ఆటోల పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలోని గ్రామాల శుభ్రత కోసం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర మిషన్‌లో భాగంగా పంచాయతీలకు ఈ-ఆటోల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరరావు నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై, అమరావతి, నూజెండ్ల, నాదెండ్ల, మాచర్ల, ముప్పాళ్ళ, శావల్యపురం, దాచేపల్లి, నరసరావుపేట మండల పంచాయతీ కార్యదర్శులకు ఎనిమిది ఈ-ఆటోలను అందజేశారు. కూటమి నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా పల్నాడు జిల్లా సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ ఎస్ఇ డాక్టర్ ప్రత్తిపాటి విజయ్ కుమార్ సారథ్యంలో జాతీయ ఇంధన పొదుపు కోసం ఉపయోగించే ప్రచార సామాగ్రిని కలెక్టర్ కృత్రికా శుక్లా ఆవిష్కరించారు. గృహ, వ్యాపార పారిశ్రామిక విద్యుత్ వాడకం దారులు అవసరం లేని చోట స్విచ్ ఆఫ్ చేయాలని, స్టార్ రేటింగ్ కలిగిన గృహోప కరణాలను, తక్కువ విద్యుత్తు ఎక్కువ వెలుగు ఇచ్చే ఎల్ఈడి లైట్లు ఉపయోగించు కోవాలని కోరారు. ప్రచార సామగ్రిని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ పొదుపుపై అవగాహన కలిగి ఉండాలని, సోలార్ కనెక్షన్ తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రత్తిపాటి విజయకుమార్ మాట్లాడారు. డిఈఈరాంబట్లు డివిజన్ ఇంజనీర్ టెక్నికల్ రామ సుబ్బయ్య నరసరావుపేట రూరల్ సబ్ డివిజనల్ అధికారి వెంకటేశ్వరరెడ్డి, పట్టణ అసిస్టెంట్ ఇంజనీర్ డి టు విభాగం అసిస్టెంట్ ఇంజనీర్ సురేంద్ర కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

సౌకర్యాలు లేమిలో ముస్లింల ఖబ్రస్థానం

సెల్ ఫోన్ లైట్ల వెలుగులో ఖననం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలోని ముస్లిం ఖబరస్తాన్‌లో రాత్రి సమయాలల్లో చనిపోయిన వారిని ఖననం చేయాలంటే ముస్లిం సోదరులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఖబరస్తాన్ లో వీధి దీపాలు కొన్ని నెలలుగా వెలగడం లేదు. పిచ్చిమొక్కలు, ముళ్లచెట్లు పెరిగి చిట్టడవిని తలపి స్తోంది పిచ్చి మొక్కల మధ్య ఏ వైపు నుంచి ఏ విష సర్పాలు వస్తాయోనని ఆందోళన చెందు తున్నారు. దీంతో రాత్రులు ఖననం చేయాలంటే ముస్లిం సోదరులు భయపడుతున్నారు. ఖబరస్తాన్‌లో దీపాలు వెలగక పోవడంతో సోమవారం రాత్రి సెల్ ఫోన్ లైట్ల వెలుగులో ఓ ముస్లిం మహిళకు ఖననం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని

సెల్‌ఫోన్ వెలుగులో మహిళ మృతదేహం ఖననం

ఎంహెచ్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి షేక్. మస్తాన్ వలి తెలిపారు. ఈ పవిత్ర స్థలం చీకటిగా, మురికి, అసౌకర్యాలతో సంబంధిత శాఖ అధికారులు, ఖబరస్తాన్ కమిటీ నిర్లక్ష్యం వల్లనేనని ఆరోపించారు. ఎన్నోమార్లు సౌకర్యాలు కల్పిం చాలని అధికారులకు విన్నవించినా చేసినా చర్యలు తీసుకోవడం లేదన్నారు.

పల్స్ పోలియోకి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - రాజుపాలెం

ఈ నెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందస్తుగా సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో డాక్టర్ రవితేజ ఆధ్వర్యంలో మండల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న పోలియో డే సందర్భంగా బూత్ స్థాయిలో అయిదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని వివరించారు. ఆరోజు పోలియో చుక్కలు వేసుకోలేకపోయిన పిల్లలకు ఈ నెల 22, 23 తేదీల్లో ఇంటింటికీ తిరిగి వేస్తారని డాక్టర్ రవితేజ తెలిపారు. సంచార జాతులు, నిర్మాణ స్థలాలు, ఇటుక బట్టీలు ఉన్న ప్రాంతాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి మొబైల్ టీమ్ ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో తహసీల్దార్ సరోజ, ఎంపిడిఓ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖధికారి నరసింహారావు,హెల్త్ విజిటర్ ఉషారాణి ,అంగన్వాడీ పర్యవేక్షకులు రమాదేవి పాల్గున్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

పల్స్ పోలియో కార్యక్రమం ఈనెల 21న నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పల్నాడు జిల్లా క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు జాఫ్రీన్, మహమ్మద్‌షాద్ తెలిపారు. సోమవారం పల్స్‌పోలియో పోస్టరును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కాండ్రు కాశయ్య, అనుముల వెంకట్రాంరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ దుద్దుల యోహాను, మైనార్టీ నాయకులు హసన్, హెల్త్ సూపర్వైజర్ శివుడు పాల్గొన్నారు.

రొంపిచర్లలో వైన్స్ షాపుల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రమైన రొంపిచర్ల రెండు వైన్ షాపులను సోమవారం ఈపూరు ప్రొహిబిషన్ అండ్ క్సైజ్ శాఖా అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని నీల కంఠేశ్వర, త్రికోటేశ్వర వైన్స్‌లను ఈపూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు తనిఖీ చేసి మద్యం నిల్వలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ డెకాయ్ ఆపరేషన్లు చేసి మద్యం దుకాణాలలో విక్రయిస్తున్న మద్యం ధరలు నిర్ధారించుకోవాలన్నారు. తనిఖీల్లో ఎక్సైజ్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-ముప్పాళ్ల

వివాదాలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాం తతతో జీవించాలనీ ఎస్ఐ పి.అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని మాదల, దమ్మాలపాడు గ్రామాల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. మత్తు,గంజాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాల న్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగివుండి అపరి చిత వ్యక్తుల నుండి వచ్చే మొబైల్ కాల్స్,మెసేజ్‌లపై అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ముప్పాళ్ల పోలీసుస్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో బంగారు, కాంస్య పతకాలు

ప్రజాశక్తి-ఈపూరు

ఎన్ వాసు

రామాంజినాయక్

కెవిఆర్ అండ్ ఎంకెఆర్ కాలేజీ ఖాజీపాలెంలో ఈనెల 11, 12వ తేదిలలో జరిగిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర కళాశాలల అథ్లెటిక్స్ పోల్‌వాల్ట్ పోటీలలో ఎ.ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందిన విద్యార్థి ఎన్,వాసు బంగారు పతకం సాధించగా ఆర్ రామాంజినాయక్ కాంస్య పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు సోమవారం తెలిపారు. పత కాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య, అధ్యాపకులు ఆర్ బలరాంనాయక్, సి హెచ్ అరవింద్,ఎం దాసు, ఆర్.సాయిప్రసాద్ అభినందించారు.

ఖో-ఖో విజేతలు

ఖో-ఖోలో ప్రథమ స్థానం

ప్రజాశక్తి-ఈపూరు

విజ్ఞాన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన నరసరావుపేటలో జరిగిన అండర్-17 బాలికల విభాగంలో కొచ్చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు వి.నాగేశ్వరరావు తెలిపారు. వీరిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ప్రమాదబీమాతో కుటుంబానికి ఆర్థిక భరోసా

ప్రజాశక్తి - రెంటచింతల

పోస్టల్ ప్రమాదబీమా, ఆరోగ్య బీమా పథకాలు ఆర్థిక భరోసా కల్పిస్తాయని సబ్ పోస్ట్ మాస్టర్ వీరాంజనేయులు అన్నారు. సోమవారం ఇండియా పోస్టు పేమెంట్స్ వారి బ్యాంకింగ్ సువిధ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. తొలుత ప్రమాద బీమాపోస్టర్లను ఆవిష్కరించారు.

అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి : సిపిఎం

సచివాలయ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఈమని అప్పారావు, వడ్డేశ్వరంలో వినతిపత్రం అందజేస్తు పల్లె కృష్ణ, లబ్ధిదారులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఇల్లులేని నిరుపేదలందరికీ ఇళ్లస్థలాలు వివిధ ప్రభుత్వ భూముల్లో ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్న వారందరికీ ఇళ్ళపట్టాలు ఇవ్వాలని కోరుతూ కాజ గ్రామంలో సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ అధికారులకు మెమరాండం అందించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందరరేగా తాము అధికారంలోకి వస్తే ఇల్లు లేని పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని అలాగే వివిధ రకాల ప్రభుత్వ భూముల్లో ఇల్లు వేసుకొని నివసిస్తున్న పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తామని వాగ్దానం చేసింది. కావున దయచేసి ఇళ్ళ పట్టాలకు, ఇళ్ల స్థలాలకు ఎంక్వయిరీ చేసి ఇళ్ల స్థలాలు జాబితా ప్రకటించి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి అలాగే వివిధ ప్రభుత్వ భూముల్లో నివసించే పేదలందరికీ ఇళ్ల పట్టాలు అందించాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఇంటిపట్టాల కోసం పోరాడుతున్నా పట్టించుకున్న వారేలేరన్నారు. మే 13న ప్రజాసంఘాల ఆందోళన సందర్భంగా తాహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో నివసించే వారందరినీ ఎంక్వైరీ చేసి ఇళ్లపట్టాలు ఆగస్టులో ఇస్తామన్నారు. ఆ హామీ నేటి వరకు అమలు కాలేదు అక్టోబర్ 17వ తేదీన ఇళ్ల స్థలాల కోసం ఎంటిఎంసీ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించిన సందర్భంగా కమిషనర్ రసీదులు ఇచ్చే సందర్భంలో వీఆర్వో వచ్చి ఎంక్వైరీ చేస్తారని చెప్పారు. నేటికీ అమలు కాలేదని ఎద్దేవా చేశారు. ఇళ్ల స్థలాలకు ఇళ్లపట్టాలకు అర్జీలు పెట్టుకున్న వారందరినీ ఎంక్వయిరీ చేసి ఇళ్ల స్థలాల జాబితాని ప్రకటించి ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని లేనియెడల ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం సచివాలయ అధికారులకు మెమరాండం అందించారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు భీమిరెడ్డి కోటేశ్వరి, తమ్మ ప్రసాద్‌రెడ్డి, సింహాద్రి సుమ, పాలేటి అప్పారావు త్రివేణి మల్లేశ్వరి ఇళ్ల పట్టాల, ఇళ్ల స్థలాల అర్జీదారులు పాల్గొన్నారు.

నిడమర్రులో...

రాజధాని గ్రామమైన నిడమర్రు గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రెండున్నర సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేయాలని సిపీఎం నాయకులు ఎం.భాగ్యరాజ్ కోరారు. నిడమర్రు గ్రామంలో అర్హులైన నిరు పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ నిడమర్రు రెండవ సచివాలయ కార్యదర్శి టి.వెంకటేశ్వర రావుకు సోమవారం వినతి పత్రం అందించారు. సిపిఎం నాయకులు ఎం. భాగ్యరాజు మాట్లాడుతూ 2014లో ల్యాండ్ పూలింగ్ భూములను తీసుకునేటప్పుడు రాజధాని ప్రాంతంలో నివాసం ఉండే పేద ప్రజలకు రెండున్నర సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారని 10 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ హామీ అమలు కాలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలం మంజూరు చేసి ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రెండో శాఖ కార్యదర్శి జి.నాగేశ్వరరావు, ఒకటవ శాఖ సహాయ కార్యదర్శి ఎం.రాజమణి, కె.నాగేశ్వరరావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలో..

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలను వడ్డేశ్వరం లోనే కేటాయించాలని, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ డిమాండ్ చేశారు. ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామ సచివాలయం ఎదుట ఇళ్ల స్థలాల లబ్ధిదారులతో సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ ఏ ఒక్క లబ్ధిదారుడికి ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని విమర్శించారు. స్థానిక శాసనసభ్యులు, మంత్రి నారా లోకేష్ అధికారంలోకి రాకముందు, పాదయాత్రలో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలో 20వేల మంది లబ్ధిదారులు ఉన్నారని స్వయంగా మంత్రి చెప్పారని, ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ఇళ్ల స్థలం మంజూరు చేస్తామని చెప్పిన లోకేష్ మాట ఏమైందని ఆయన విమర్శించారు. పెరిగిన నిత్యావసర ధరలతో, చాలీచాలని వేతనాలతో అద్దెల కట్టుకుంటున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఎప్పుడు ఇస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యువగళంలో మంత్రి నారా లోకేష్ పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల హామీని నిలబెట్టుకోవాలని, అర్హులైన పేదలందరికీ మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలం ఇచ్చి, గృహ నిర్మాణ పథకం ద్వారా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం వడ్డేశ్వరం గ్రామ సచివాలయ అధికారి మస్తాన్‌వలీకి వినతి పత్రాన్ని లబ్ధిదారులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల నాయకురాలు కారసాల స్వాతి, కడియాల చంద్రశేఖర్, శుద్ధపల్లి అనూష, కూరపాటి గౌతమి, ఎస్.కె మౌలాబి, ఎస్.కె. ఆయేషా, వడ్డేశ్వరం చాందిని, వడ్డేశ్వరం విజయ రాణి, కోనంకి సువర్ణ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న రైతు సంఘం నాయకులు

రీసర్వే సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలో రైతుల రీ సర్వే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు డిమాండ్ చేశారు. సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద రీ సర్వే సమస్యల పరిష్కారానికి రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందరరేగా శివరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీ సర్వేలో విస్తీర?ం విషయంలో అనేక తప్పులు దొర్లాయని తెలియజేశారు. అనేక చోట్ల రైతులకు సమాచారం ఇవ్వకుండా సర్వేలు చేశారని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రీ సర్వే తప్పులను సరి చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆచరణలో మాత్రం అమలు జరగడం లేదని చెప్పారు. గిట్టుబాటు ధరలు లేక, ప్రక అతి వైపరీత్యాలతో రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రీ సర్వే సమస్యలపై రైతులను పదే పదే ఆఫీసుల చుట్టూ తిప్పించుకోకుండా త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని కోరారు. మండల తహశీల్దార్ ఎస్ హేనా ప్రియ స్పందిస్తూ తమ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామని, అక్కడకు వచ్చిన రైతుల సమస్యలు వ్రాసుకుని పరిష్కరిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, జంపని రామారావు,నల్లమోతు రాజేంద్ర, పసుపులేటి శేషగిరిరావు, మండవ లీలానంద రావు, గొల్లపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాటు యజమానిపై దాడికి పౌరసంక్షేమ సంఘం ఖండన

ప్రజాశక్తి-తాడేపల్లి

మాట్లాడుతున్న పౌరసంక్షేమ సంఘం నేతలు

తాడేపల్లి పట్టణంలో ఓ ప్లాటు కొనుగోలు చేసి, ప్రశాంతంగా జీవితాన్ని గడుపుదామని ఆశించిన ఓ సీనియర్ సిటిజన్‌పై బిల్డర్ ప్రోత్సాహంతో అతని సూపర్‌వైజర్ దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనను తాడేపల్లి పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు దొంతి రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, వై.బర్నబాస్, దుర్గి కోదండరామయ్య తీవ్రంగా ఖండించారు. సోమవారం తాడేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తాడేపల్లి సుందరయ్య నగర్ సమీపంలో సంహిత స్ప్లెండర్ హెూమ్స్ అపార్ట్‌మెంట్‌లో జి బ్లాక్ 102 నెంబర్ ప్లాట్‌ను రాజులపాటి చైతన్య 2022 సంవత్సరంలో బిల్డర్ శ్రీనివాస్ రెడ్డి దగ్గర కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించు కున్నారు. అందులో ప్రస్తుతం చైతన్య తల్లిదండ్రులు నివాసం ఉంటున్నారు. కొన్ని పనులు మిగిలి ఉండటంతో కొంత సొమ్ము ప్లాట్ యజమాని నిలుపుదల చేశారన్నారు. పనులు పూర్తిచేసి బకాయిలు వెంటనే తీసుకెళ్లమని అనేకసార్లు చైతన్య తండ్రి పోతరాజు బిల్డర్ శ్రీనివాస్ రెడ్డి, సూపర్వైజర్ గోపిలకు కబురు చేసినట్లు పౌర సంక్షేమ సంఘం నాయకులు వెల్లడించారు. పెండింగ్ పనులు తరువాత చేస్తామని, డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11వ తేదీన ఆయనపై దౌర్జన్యం చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బిల్డర్ ప్రోద్బలంతో దౌర్జన్యం చేసిన గోపి మరో ఇద్దరిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని సంఘ నేతలు డిమాండ్ చేశారు. కాగా సంఘటన స్థలాన్ని తాడేపల్లి ఎస్ఐ ఎస్.కె. ఖాజావలి సోమవారం పరిశీలించారు. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.

ఎస్ఆర్ఎం వర్సిటీని సందర్శించిన యుఎస్ కాన్సులేట్ జనరల్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న యూఎస్ కాన్సులేట్ బృందం సోమవారం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీని సందర్శించింది. యూఎస్ కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్ నేత అత్వంలో ఎనిమిది మంది కాన్సులేట్ ఉన్నతాధికారులు యూనివర్సిటీకి విచ్చేసి ఉపకులపతి ఆచార్య సిహెచ్. సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్‌లతో పాటు డీన్స్, డైరెక్టర్స్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ అధికారులతో బోర్డు రూమ్‌లో సమావేశం అయ్యారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ కు సాదర స్వాగతం పలికారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా యూనివర్సిటీ ప్రగతిని వివరించారు. యూనివర్సిటీలో కొనసాగుతున్న విద్యాబోధన, పరిశోధనలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందుతున్న సహకారం గురించి వివరించారు. యూనివర్సిటీ ఐ ఆర్ హెచ్ ఎస్ డైరెక్టర్ లక్ష్మీనరసింహన్ యుఎస్ లో ఉన్న యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కలి, కార్నగ్రీ మెలన్ యూనివర్సిటీలతో ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి ఉన్న భాగస్వామ్య ఒప్పందాలను వివరించారు. ఏటా ఉన్నత విద్య కోసం ఎస్ఆర్ఎం యూనివర్సిటీ నుంచి యూఎస్‌కు వెళుతున్న విద్యార్థుల గురించి తెలియజేశారు. అనంతరం కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్ తన బృందంతో కలిసి యూనివర్సిటీ లేబొరేటరీలు, తరగతి గదులను సందర్శించారు, యూనివర్సిటీలో ఉన్న ప్రతిష్టాత్మక అమర్ రాజా, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్ సెంటర్లను సందర్శించి వర్సిటీ కొనసాగిస్తున్న పరిశోధనలను ప్రశంసించారు. కౌన్సిలేట్ జనరల్ లారా విలియమ్స్ తో పాటు యూఎస్ కాన్సులేట్ కార్యాలయ ఉన్నత అధికారులు సెంథిల్ కుమార్, మేరీ డిట్, అబ్దుల్ రెహమాన్ సిభా తివారీ, సునీల్ కుమార్ తదితరులు ఉన్నారు.

నినాదాలు చేస్తున్న కార్మికులు

377వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

న్యాయంగా తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 377వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను నాయకులు కూరపాటి స్టీవెన్, ఎం.ఆశీర్వాదం, బూరగ అంకయ్య, బి. సూర్యప్రకాష్, తుపాకుల నాగేశ్వరావు ప్రారంభించారు. దీక్షల్లో మల్లె గురవయ్య, దామవరపు నాగేశ్వరావు, సువర్ణకుమారి, ఈదులమూడి శారమ్మా, దర్శినాగమల్లేశ్వరి కూర్చున్నారు. కార్మికులకు నష్టపరిహారం చెల్లించని యాజమాన్యం, తప్పు తెలుసుకుని, ఇప్పటికయినా కళ్ళు తెరచి సమస్యను పరిష్కరించాలని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ డిమాండ్ చేశారు. రాజధాని ప్రాంతంలోని ప్రైమ్ ఏరియాలో ఉన్న ఫ్యాక్టరీ భూమిని యాజమాన్యం అభివృద్ధి చేయవచ్చని చెప్పారు. ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

డాక్టర్ అనూషకు సన్మానం, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

ఘనంగా శరణాలయం వార్షికోత్సవం

ప్రజాశక్తి - మంగళగి రూరల్

చినకాకానిలో షైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుపుతున్న షైన్ ఆనంద శరణాలయం ఆవరణలో ఆదివారం రాత్రి శరణాలయం ఏడవ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. వార్షికోత్సవానికి వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు హాజరై తమ సందేశాలను అందించారు. ఫౌండేషన్ చైర్మన్ డీజీ నాయక్, శరణాలయం నిర్వాహకురాలు సంధ్యారాణి 19 ఏళ్లుగా తల్లిదండ్రులను కోల్పోయిన బాలబాలికలను అక్కున చేర్చుకొని అన్ని తామై మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్న వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అద్దె భవనం నుంచి సొంత భవనంలోకి వచ్చిన ఏడు సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది వార్షికోత్సవం నిర్వహిస్తూ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా చేయించడం చాలా బాగుందన్నారు. బాల బాలికలు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి డాక్టర్, లాయరు, ఇంజనీర్లుగా ఉన్నత స్థితిలోకి ఎదగాలన్నారు. సమాజంలోని దాతలు ముందుకు వచ్చి చిన్నారులకు అండగా ఉండి, వారిని ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, స్థానిక ఇందిరానగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష, హైకోర్టు అడ్వకేట్ సుంకర చరణ్, వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు నన్నపనేని నాగేశ్వరరావు, సుంకర రఘుపతిరావు, మన్నెం రమేష్ బాబు, కంచర్ల కాశయ్య, జేవీ రాఘవులు, కాసు రామకృష్ణారెడ్డి, మేకల మోహన్రావు తదితరులు పాల్గొన్నారు. హాజరైన అతిధులను నిర్వాహకులు నాయక్, సంధ్యారాణి దంపతులు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా బాల బాలికలు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఎల్.ఎల్.బి ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో సెప్టెంబర్ లో జరిగిన ఎల్‌ఎల్ బి 1/3 రెండవ సెమిస్టర్, 3/5 ఆరవ సెమిస్టర్, 1/5 రెండవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు సీఈ ఆలపాటి శివప్రసాద్ తెలిపారు. రీవాల్యుయేషన్ కొరకు ఈనెల 26వ తేదీలోపు ఒక్కొక్క పేపర్ కు రూ.2070లు చొప్పున చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఎలక్ట్రికల్ మెసీన్స్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ గంగాధర్

ఎఎన్‌యులో ఆధునిక ఎలక్ట్రికల్ మెషీన్స్ ల్యాబ్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పరిధిలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఇఇఇ) విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎలక్ట్రికల్ మెషీన్స్ ల్యాబ్‌ను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మరింతగా అభివృద్ధి చేసుకోవడం అత్యవసరమని సూచించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం మాట్లాడుతూ త్వరలోనే యూనివర్సిటీలో సోలార్ టెస్టింగ్ ల్యాబ్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లింగరాజు, రెక్టర్ ప్రొఫెసర్ శివరామ్ ప్రసాద్, అసిస్టెంట్ ప్రిన్సిపల్స్ చంద్రమౌళి, గోపీకృష్ణ, డీఈ(ఎలక్ట్రికల్) ఎలక్ట్రికల్ వెంకటేశ్వరరావు, విభాగాధిపతి డాక్టర్ వాసవి ఉమా మహేశ్వరి, ఆర్.ఎస్. శ్రీనివాస్, కె.ఫృద్వీరాజు, సిహెచ్.రవి కుమార్, పుణ్య శేఖర్, రాజాజీ, మనోహర్, అజయ్, ప్రసాద్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ గరికపాటి

డాక్టర్ కొసరాజు సాహిత్య సేవలు అజరామరం

ప్రజాశక్తి - గుంటూరు

సినీ గేయ రచయితగా, సాహిత్యంలో గ్రంథకర్తగా ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ కొసరాజు రాఘవయ్య చౌదరి జీవితం చరితార్థం, అజరామరమని ప్రవచన కిరీటి డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా), తానా ప్రపంచ సాహిత్య వేదిక, మనసు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సాహిత్య పరిశోధకులు పారా అశోక్‌కుమార్ నేతఅత్వంలో రూపుదిద్దుకున్న 'కొసరాజు సర్వలభ్య రచనల సంకలనం' పుస్తకావిష్కరణ సభ స్థానిక జెకెసి కళాశాల సమావేశ మందిరంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. డాక్టర్ గరికపాటి మాట్లాడుతూ రైతు అన్నదాత అయితే కవి జ్ఞానదాత అవుతాడన్నారు. కొసరాజు సాహిత్యం ద్వారా ఆయన వ్యక్తిత్వం ఎవరె-స్ట్ శిఖరమంత ఉన్నతంగా వెలుగొందుచుందని చెప్పారు. ప్రముఖ సినీ గేయ రచయిత రామ జోగయ్యశాస్త్రి మాట్లాడుతూ డాక్టర్ కోసరాజు రచనలు తమలాంటి వారికి స్ఫూర్తిదాయకం అన్నారు. మనసు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మన్నం వెంకటరాయుడు ప్రసంగించారు. సభకు డాక్టర్ తోటకూర ప్రసాద్ అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో సినీ నటులు సుమన్, కళాశాల కరస్పాండెంట్ జాగర్లమూడి మురళీమోహన్, కొసరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీకి పరిశోధనా ప్రాజెక్ట్ మంజూరు

ప్రజాశక్తి - గుంటూరు

అధ్యాపకులను అభినందిస్తున్న రత్తయ్య

వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ఢిల్లీలోని నావల్ రీసెర్చ్ బోర్డ్- డీఆర్‌డీవో నుంచి ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్ట్ మంజూరైనట్లు యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ యూనివర్సిటీ కెమికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ పి.అశోక్ కుమార్, విజ్ఞాన్స్ వర్సిటీ రీసెర్చ్ అడ్వైజర్ డాక్టర్ తొండెపు సుబ్బయ్య, భువనేశ్వర్‌లోని సీఎస్ఐఆర్- ఇనిస్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీకి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ హైడ్రో అండ్ ఎలక్ట్రోమెటలర్జీ విభాగాధిపతి, చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ కాలి సంజయ్‌లకు సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ మంజూరైనట్లు వెల్లడించారు. 'పైలెట్ స్కేల్ టెస్టింగ్ ఆఫ్ ప్రాసెస్ ఫ్లోషీట్ ఫర్ ప్రిపరేషన్ ఆఫ్ ఎన్‌హైడ్రస్ మెగ్నీషియం క్లోరైడ్ ఫ్రమ్ సీ వాటర్ బిట్టెర్న్స్' అనే అంశంపై నిర్వహించనున్న ఈ పరిశోధనకు రూ.74.35 లక్షల విలువైన గ్రాంట్‌ను మూడు సంవత్సరాల కాలానికి ఎన్ఆర్‌బీ -డీఆర్‌డీవో మంజూరు చేసిందని తెలిపారు. ఈ పరిశోధన ద్వారా సముద్ర జలాల్లో మిగిలే బిట్టెర్న్స్ నుంచి అధిక స్వచ్ఛత గల ఎన్‌హైడ్రస్ మెగ్నీషియం క్లోరైడ్ తయారీకి వినూత్నమైన సాంకేతిక విధానాలను అభివఅద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రొఫెసర్ అశోక్ కుమార్, డాక్టర్ తొండెపు సుబ్బయ్యలను విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ పి.నాగభూషణ్, సీఈవో మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు అభినందించారు.

దరఖాస్తుదారులు సంతృప్తి చెందేలా

పరిష్కరించాలి

ప్రజాశక్తి - గుంటూరు

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ అన్సారియా

గ్రీవెన్స్‌లో అందించిన అర్జీలను దరఖాస్తుదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు. వ్యక్తిగత సామాజక అంశాలపై ప్రజలు 260 అర్జీలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారానికి నిర్దేశించిన అధికారి కచ్చితంగా ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి క్షేత్రస్థాయిలో పరిస్థితులను విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. సకాలంలో అర్జీలను పరిష్కరించేలా జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులు, ఉద్యోగులతో నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చేపల వేటకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

చేపల వేటకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరుతూ తెనాలి, దుగ్గిరాల, పెదకాకాని, కాకుమాను మండలాలకు చెందిన గిరిజనులు యానాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. తామంతా చేపల వేట చేస్తూ జీవిస్తున్నామని, ఎలాంటి గుర్తింపు కార్డులు లేవని తెలిపారు. తాము చేపల వేట చేయాలి అంటే దళారులకు డబ్బులు కట్టి వేట వేయాల్సి వస్తుందన్నారు. కావున చేపల వేటకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి, కాల్వల్లో చేపలు పట్టుకునే అవకాశం కల్పించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో యందేటి వెంకట సుబ్బయ్య, ఆర్.గోపి, పి.అశోక్, కె.మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

హోల్‌సేల్ వ్యాపారులకు న్యాయం చేయాలి

గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని కొల్లి శారదా హోల్‌సేల్ మార్కెట్ పాత లీజుదారులు బుడంపాడు బైపాస్‌లో నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారం చేస్తూ తమకు, జిఎంసి ఆదాయానికి నష్టం చేస్తున్నారని నూతన లీజుదారులు ఫిర్యాదు చేశారు. తాము వేలంలో చట్ట ప్రకారం షాపులు లీజులు పొందామని, లీజులు దక్కని పాత వారు పోటీగా బైపాస్‌లో మార్కెట్ నిర్వహిస్తున్నారని, వారికి అనుమతులు లేవన్నారు. లీజులు చెల్లించిన తాము నష్టపోతున్నామని, జిఎంసికి కూడా వారి ద్వారా ఆదాయం రావట్లేదన్నారు. కావున పాత లీజుదారులపై చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో దుర్గాప్రసాద్, బి.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విచారణ పేరుతో అధికారులపై వేధింపులు సరికాదు

రాజకీయ ప్రేరేపిత విచారణలతో అధికారులను ఇబ్బందికి గురి చేయటం సరికాదనిఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు అన్నారు. నల్లపాడు బ్రాంచిలో జరిగిన అవకతవకలకు సంబంధించి అధికారుల్ని విచారించి, గతంలో పనిచేసిన సిఇఒ టి.కృష్ణవేణిని సస్పెండ్ చేశారని, ఇప్పుడు క్రిమినల్ చర్యలు చేపడుతూ ఎఫ్ఐఆర్ నమోదు చేశార న్నారు. ఆదివారం రాత్రి పోలీసులు ఆమె ఇంటికి వెళ్లి ఆమె లేదని తెలిసి అమె భర్త, కుటుంబ సభ్యు లను పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి అమానుషంగా భౌతిక దాడికి పాల్పడినట్లు నాయకులు తెలిపారు. బ్యాంకు ఎదుట నిరసన తెలిపి, గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. కె.వి.ఎస్ రవికుమార్ ఎఐటియుసి నాయకులు ఎం.హనుమంత రావు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు పొట్టి శ్రీరాములు

ప్రజాశక్తి - గుంటూరు

పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మేయర్, కమిషనర్

తెలుగు ప్రజలకు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జిఎంసి కార్యాలయంలో కమిషనర్ పులి శ్రీనివాసులు, ఏపి హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ బాషాలతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగానే ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని, దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఆయన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. తొలుత హిందూ కాలేజీ సిగ్నల్ దగ్గర పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ బి. శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఆవోపా సభ్యులు

ఆవోపా ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక ఆర్ అగ్రహారం కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి సోమవారం అవోపా అధ్యక్షులు కేవీ బ్రహ్మం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేవీ బ్రహ్మం మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ఏకైక దఅఢనిశ్చయంతో పొట్టి శ్రీరాములు సుదీర్ఘ పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆయన పోరాటం దేశంలోని అనేక భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పలికిందన్నారు. పొట్టిశ్రీరాములు పోరాటంతో దిగివచ్చిన కేంద్రం మొట్టమొదటి భాషాప్రయుక్త రాష్ట్రంగ ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ట్రెజరర్ మహంకాళి శ్రీనివాసరావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు చేసిన తెలుగు వారు అందరూ ఎన్నటికీ మరువకూడదన్నారు. కార్యక్రమంలో మద్ది సాయిరమేష్, రవికుమార్, నారాయణ, రామకృష్ణ, సుధాకర్, టిరత్నం తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

ప్రజాశక్తి - గుంటూరు

అర్జీలు స్వీకరిస్తున్న మున్సిపల్ అధికారులు

గ్రీవెన్స్ అర్జీలను నిశితంగా పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సోమవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు అర్జీలు స్వీకరించారు. మేయర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ఉన్నతాధికారుల దఅష్టికి తెస్తే త్వరగా పరిష్కారమవుతాయనే ఆశతో వస్తారని, అందుకు తగిన విధంగా పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి 31 అర్జీలు స్వీకరించారు. తొలుత కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా 20 ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, మేనేజర్ బాలాజీ బాషా పాల్గొన్నారు.

సుందరయ్య నగర్‌లో సిమెంటు రోడ్లు వేయాలి..

స్థానిక 41వ డివిజన్ పరిధిలోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో సిమెంట్ రోడ్లు వేయాలని కోరుతూ సుందరయ్య నగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జిఎంసి గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు.కమిటీ కార్యదర్శి ఆది నికల్సన్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాట సందర్భంగా పేద ప్రజలు పుచ్చలపల్లి సుందరయ్య నగర్ ఏర్పాటు చేసుకుని 20 సంవత్సరాలు గడస్తున్నా మౌలిక వసతులు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ పూర్తిస్థాయిలో సిమెంట్ రోడ్లు వేయాలని పలు దఫాలుగా నగరపాలక సంస్థ అధికారులకు విన్నవించగా కాలనీలో 1, 2, 5వ లైను పూర్తిగాను, 3వ లైను కొంతమేర రోడ్డు వేశారన్నారు. ఇప్పటికైనా సుందరయ్య నగర్‌లో 3వ లైను సిమెంట్ రోడ్డు పూర్తిగా వేయాలని అలాగే 4వ లైను, 6 నుండి 10 వరకు లైన్ లు సిమెంట్ రోడ్లు వేయాలని కోరారు. అలాగే మెయిన్ రోడ్డు నుండి కాలనీకి వెళ్లే రోడ్డుకు మార్జిన్‌లో డస్ట్ వేయకపోవటం వల్ల రోడ్డు పగిలిపోతుందని తెలిపారు. అదనపు కమీషనర్ సానుకూలంగా స్పందించి త్వరగానే రోడ్లు పూర్తి చేసే దానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.